తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం-14-జూలై-2025 | సంపుటి : 3 | సంచిక : 48 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

## మహంకాళి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:** లష్కర్ బోనాల ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సీఎంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

2లో..



# రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

## నేడు తిరుమలగిరిలో సీఎం రేవంత్ ప్రారంభం



**సూర్యాపేట,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలై 14న తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో లాంఛనంగా ప్రారంభించనున్నారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ రేషన్ కార్డుల జారీని చేపట్టింది. తిరుమలగిరిలో ఏర్పాటు చేసే బహిరంగ సభ వేదికగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌర సరఫరాల శాఖ మంత్రితో కలిసి లబ్ధిదారులకు కార్డులను అందజేస్తారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా జారీ చేయనున్న రేషన్ కార్డుల పంపిణీకి అధికారిక ఆరంభం జరగనుంది.



# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై కవిత ఫిర్యాదు

- ఎమ్మెల్సీ మల్లన్నపై కవిత ఫిర్యాదు
- స్త్రీలపై అసభ్య వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన కవిత
- సీఎంను ఉద్దేశించి కవిత డిమాండ్లు
- తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడి
- గన్‌మెన్ కాల్పుల కలకలం – మల్లన్న వ్యాఖ్యలు
- డీజీపీకి ఫిర్యాదు చేసేందుకు కవిత నిర్ణయం
- ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత.. పోలీసుల జోక్యం

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) పై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికు ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు చేశారు. వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం జూబ్లీహిల్స్‌లోని గుత్తా నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ..

మిగతా 2లో..



# తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి

- తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడి
- ఫర్నిచర్ ధ్వంసం – మల్లన్న గన్‌మెన్ గాల్లోకి కాల్పులు
- పోలీసుల జోక్యం – ఉద్రిక్తత అదుపులోకి
- కవితపై వ్యాఖ్యలపై మల్లన్నపై ఆగ్రహం
- తనపై హత్యాయత్నం చేశారంటూ మల్లన్న ఆరోపణ
- గన్‌మెన్ కాల్పుల వెనుక మల్లన్న వివరణ

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

ఎమ్మెల్సీ చింతపండు నవీన్(తీన్మార్ మల్లన్న) కార్యాలయంపై దాడి జరిగింది. మేడిపల్లిలోని ఆయన ఆఫీస్‌పై జాగృతి కార్యకర్తలు దాడి చేశారు. కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కార్యకర్తలు దాడి చేశారు. ఆఫీస్‌లో ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు.

మిగతా 2లో..

# మహిళా సాధికారత, అభివృద్ధి పథకాలతో ముందుకు రేవంత్ ప్రభుత్వం

## మంచిర్యాలలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

రాష్ట్రంలో మ హిళా సాధికారతే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు వెలుతోందని డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క అన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలోని వివి ధ మండలాల్లో రూ.100కోట్ల పైచిలుకు అభివృద్ధి పను లకు ఆదివారం ఉప ముఖ్యమంత్రి శంకుస్థాప నలు చేసారు.

2లో..





# కోట శ్రీనివాసరావు మృతిపై ప్రధాని మోదీ సంతాపం

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

టాలీవుడ్ ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. కోట శ్రీనివాసరావు మరణం బాధాకరమని, ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞగా ఆయన గుర్తిండిపోతారని మోదీ కొనియాడారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. 'కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారు. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ముందంజలో ఉన్నారు మరియు పేదలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి, అసంఖ్యాక అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి.' అని 'ఎక్స్' ఖాతా ద్వారా సంతాపం తెలిపారు.




# ట్రెండింగ్ పేజీని మూసివేయనున్న యూట్యూబ్..!

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ ట్రెండింగ్ పేజీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ట్రెండింగ్ పేజీని 2015లో ప్రారంభించగా.. వైరల్ వీడియోలు, బ్రేకింగ్ న్యూస్, టాప్ మ్యూజిక్ రిలీజ్‌లను హైలైట్ చేసేందుకు అవకాశం ఉండేది. దాదాపు దశాబ్దకాలం పాటు యూజర్లకు ట్రెండింగ్ కంటెంట్‌ను అందించిన ఈ ఫీచర్‌ను ఈ ఏడాది జులై 21 నుంచి వీడ్కోలు పలుకనున్నది. వినియోగదారుల వ్యూయింగ్ హ్యాబిట్స్‌లో వచ్చిన మార్పులతో పాటు ప్లాట్‌ఫామ్ అభివృద్ధికి అనుగుణంగా మూసివేయాలని నిర్ణయించినట్లు యూట్యూబ్ పేర్కొంది. యూట్యూబ్ ట్రెండింగ్ పేజీ గతంలో యూజర్లకు ప్లాట్‌ఫామ్‌లో పాపులర్ కంటెంట్‌ను తెలుసుకునేందుకు ఓ మెయిన్ డెస్టినేషన్‌గా ఉన్నది.

మిగతా 2లో..

# హైదరాబాద్‌లో కల్తీ కల్లు మహమ్మారి

## మత్తు మాఫియాను అడ్డుకోలేని యంత్రాంగం

- కూకట్‌పల్లిలో 8 మందిని బలితీసుకున్న కల్తీ కల్లు
- ఎక్సైజ్ శాఖ ముందస్తుగా ల్యాబ్ నివేదికలు పొందినప్పటికీ చర్యలు తీసలేకపోయింది
- వాటర్ బాటిల్ కంటే తక్కువ ధరకు మత్తు కల్లు విక్రయం
- క్లోరోహైడ్రేట్, ఆల్ఫ్రాజోలం, బ్యాటరీ ఆమ్లాలతో కల్తీ కల్లు తయారీ
- కల్లు తాగిన వారిలో టాక్సిక్ పదార్థాల అవశేషాలు గుర్తించాల్సిన అవసరం
- అధికారుల లొసుగులతో కల్తీ కల్లు వ్యాపారులకు ఊతం
- రూ.42 లక్షల విలువైన ఆల్ప్రాజోలం ట్యాబ్లెట్లు పట్టివేత – మెడికల్ షాపుల పాత్రపై అనుమానాలు
- కనీసం హెచ్చరికలే చేయని ఆబ్కారీ శాఖపై ప్రజలు ఆగ్రహం
- ప్రాణ నష్టాల తరువాతే చర్యలు తీసుకునే పరిస్థితి
- ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే దిశగా ఆలోచనలో



**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనకు ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యమే కారణమన్న ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్‌లో పలుచోట్ల ప్రమాదకరమైన మత్తు పదార్థాలతో కల్లు తయారు చేసి విక్రయిస్తున్నట్లు తెలిసినా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోలేదని తెలుస్తోంది. అందుకే కల్తీ కల్లు విక్రయాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని, కూకట్‌పల్లిలో 8 మంది ప్రాణాలు కోల్పోయేందుకూ ఇదే కారణమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మిగతా 5లో..

# కవితపై మల్లన్న వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం

- వితపై మల్లన్న వ్యాఖ్యలు గర్హనీయమన్న టీపీసీసీ అధ్యక్షుడు
- మహిళల గౌరవం మన సంస్కృతి – మహేశ్‌కుమార్ గౌడ్
- మల్లన్న కార్యాలయంపై దాడి చట్టవ్యతిరేకం
- గన్‌మెన్ కాల్పులపై చట్టపరమైన విచారణ జరుగుతుంది

2లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, బోనం సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సుభిక్షానికి మహంకాళి తల్లి ఆశీస్సులు ఉండాలంటూ సీఎం ప్రత్యేకంగా ప్రార్థించారు.
ఈ ప్రత్యేక దర్శనంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్ రావు, రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు దానం నాగేందర్, శ్రీ గణేశ్, దేవాదాయ శాఖ అధికారులు, దక్కన్ మానవ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత, అభివృద్ధి పథకాలతో ముందుకు రేవంత్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా దండేపల్లి మండలం రెబ్బనపల్లిలో రూ.3కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయ నున్న ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్లాంట్‌కు డిప్యూ టి సీఎం, రాష్ట్ర వివిధ శాఖల మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనరసింహ, జూపల్లి కృష్ణా రా వుతో కలిసి శంకుస్థాపన చేసారు.
ఈసందర్భంగా అ క్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బట్టి విక్రమా ర్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా ప్రోత్స హిస్తోందన్నారు. వెల్గనూర్ జీపీ పరిధిలోని అందు గు లపేట శివారులో సుమారు 4ఎకారాల విస్తీర్ణంలో రూ.3కోట్ల అంచనా వ్యయంతో ఒక మెగావాట్ సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను నెల కొల్పుతామ న్నారు. ప్లాంట్ ద్వారా ఐదు వందల నుంచి 5వేల వర కు విధ్యుత్ ఉత్పత్తి జరుగనుండగా రూ.51లక్షల రా బడి వస్తుందన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు కోరిక మేరకు పవర్‌ప్లాంట్‌ను విస్తరించేందుకు కూడా ఆయన హామీ ఇచ్చారు. యంగ్ ఇండియా ఇం టిగ్రేటెడ్ సూల్స్ ద్వారా బడుగు బలహీన వర్గాల పిల్ల లకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యను అందిస్తామ న్నారు. ప్రతీ నియోజకవర్గంలో మైక్రో ఇండస్ట్రీయల్ పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు ఉ పాధి అవకాశాలను మెరుగుపర్చనున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం మహిళా శక్తి క్యాంటిన్లను, పెట్రోల్ పంపుల ఏర్పాటు, పెరటికోళ్ల పెంపకం, పాల డైరీ, మహిళ శక్తి భవనాలు ఏర్పాటుతో పాటు రద్దీ ఉ న్న ఖరీదైన ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలు ఏ ర్పాటు చేసేందుకు స్థలాలు ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూ రు చేసి పేదల సొంతింటి కలను సహకారం చేస్తామ న్నారు. రైతుల సంక్షమంలో భాగంగా 70లక్షల రైతు కుటుంబాలకు రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లు సాయం అందించామన్నారు. రూ.21వేల కోట్ల రుణ మాఫీతో పాటు పంట నష్ట పరి హారం అందించామన్నారు. రాష్ట్రంలో 93లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా తమకు ప్రత్యేకమని, ప్రతి పక్షంలో ఉన్నపుడు రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు, తన పాదయాత్రకు బీజం పడింది ఉమ్మడి ఆదిలాబాద్‌లోనే అని గుర్తు చేసారు. ఆకృతజ్ఞతతో జిల్లాకు ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును తిరిగి బహుమతిగా ఇస్తామన్నారు.
ఫఅదే విదంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళలకు వ డ్డీ లేని రుణాలు మానివేసిందని, తమ ప్రభుత్వం మహిళలను అమితంగా ప్రోత్సహిస్తుందన్నారు. మం చిర్యాల కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లిలో రూ.30 కోట్లతో 210 ఎకరాల్లో ఐటీ పార్కు నిర్మించడం చాలా గొప్ప విషయం అన్నారు. తద్వారా ఈప్రాంత నిరు ద్యోగ యువత కు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభి స్తాయన్నారు. మంచిర్యాల నియోజకర్గంలో ప్రైవేట్ స్కూల్స్‌తో పోటీ పడే విధంగా అత్యాదునిక వసతుల తో ప్రభుత్వ పాఠ శాలలను నిర్మించడం ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుకే సా ధ్యపడిందని కొనియాడారు.
ఫరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ అసుపత్రి డిజైన్ రాష్ట్రం లోనే ఒక రోల్ మాడల్‌గా నిలువనుందన్నారు. ప్రభుత్వ సంక్షమాలను గుడ్డిగా అమలు చేస్తే ఏలాంటి ఫలి తం ఉండదని, ప్రజల అభివృద్ధే ధ్యేయంగా వర్గాల ప్రా తిపదికన సంక్షమ పథకాలు అందజేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పరోక్షంగా విమర్శించారు. రాష్ట్రంలో బీసీ జనాభా 56శాతం ఉండగా 42శాతం రిజర్వేషన్ అమ లు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. 35సంవత్సరాల బీసీల ఆకాంక్ష అయిన బీసీ కులగణణ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.
ఫజిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మా ట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో అస్తవ్యస్త పరి పాలన సాగిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కు ప్పగా మార్చారని ధ్వజమెత్తారు. ప్రతీ నెల కేసీ ఆర్ చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు చెల్లించాల్సి వస్తోందన్నారు. గతంలో ఉన్న స్కీంలు ఎత్తివేయకుం డా అదనంగా కొత్త పథకాలకు చోటు కల్పిస్తున్నామని ఈ విషయం ప్రజలు గమనించాలని కోరారు.
ఫమంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు మాట్లాడుతూ తన ప్రాణం పోయేదాకా ప్రజల సంక్ష మం కోసమే బతుకుతానని స్పష్టం చేసారు. 25ఏళ్ల త న రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు చూ సానని, చివరి నిమిషం వరకు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌కు గడ్డు రోజులు ఉన్న సమయంలో ఇంద్రవెల్లి సభను వి జయవంతం చేసి పార్టీకి పునర్జీవనం పోశానన్నారు. బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను కూడా విజయవంతం చేసానన్నారు, 320బస్సులతో భారత్ జోడో యాత్రలో పాల్గొన్నానని తెలిపారు. దం డేప ల్లి మండలంలో రూ.80కోట్లతో నాలుగు లిఫ్టులు మం జూరు చేయాలని డిప్యూటి సీఎంను కోరగా ఆయ న సానుకూలంగా స్పందించారు. గూడెం ఆలయం వద్ద హరిత రెస్టారెంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోర గా జిల్లా ఇన్‌చార్జి మంత్రి అందుకు హామీ ఇచ్చారు. ఈసమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురే ఖ, కలెక్టర్ కుమార్‌దీపక్, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త, జిల్లా అటవీ అధికారి శివ్‌ఆసీస్ సింగ్, జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, మినిమమ్ వేజేస్ బోర్డు చై ర్మన్ జనక్‌ప్రసాద్, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు. బహిరంగ సభలో నియోజ కవర్గం నలు మూలల నుంచి దాదాపు లక్షకు పైగా మంది ప్రజలు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై కవిత ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

“తెలంగాణలో ఆడబిడ్డలంటే ఎంతో గౌరవం ఉంటుందన్నారు. బీసీ బిడ్డల్లో గౌరవించే అవకాశం మెండుగా ఉంటుందన్న కవిత.. రాజకీయాల్లో మహిళలపై పురుష పదజాలం వాడడంతో రాజకీయాల్లోకి మహిళలు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు.
“తెలంగాణ జాగృతి విషయంలో బీసీ రిజర్వేషన్ల అమలుకై పోరాటం చేస్తూనే ఉన్నాం. మీరు బీసీ బిడ్డా కాబట్టి ఏదీ పడితే అదీ మాట్లాడితే సరికాదు. తీన్మార్ మల్లన్న మీరు మాట్లాడిన మాటలకు మావాళ్ళకు కోపం వచ్చి నిరసన చేశారు. ఇంత మాత్రనికే గన్‌ఫైర్ చేసి చంపేస్తారా!??. ఒక ఆడబిడ్డ ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారా !?. నేను ఊరుకునే ప్రసక్తే లేదు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి. లేదంటే మీరు వెనకనుండి మాట్లాడించారని భావించాల్సి ఉంటుంది. వెంటనే చర్యలు తీసుకోవాలి” అని కవిత డిమాండ్ చేశారు.
“ఇప్పుడు సెషన్స్ లేవు కాబట్టి.. మీరు ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేయాలని ఛైర్మన్ సూచించారు. వెంటనే తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేయాలి. 24 గంటలు గడిచిన ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. ఎమ్మెల్సీ మహిళా నేతపై చేసిన వ్యాఖ్యలను పట్టించుకోకపోతే.. మిగతా సాధారణ మహిళల పరిస్థితి ఏంటీ? సీఎం, డీజీపీకి రిక్వెస్ట్ చేస్తున్నా.. ఫైరింగ్ మీద పూర్తి ఎంక్వైరీ చేయాలి. గతంలో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు మహిళా జర్నలిస్టులను అరెస్టు చేశారు. తీన్మార్ మల్లన్న ఎవరు అసలు.. నన్నెందుకు అడ్డుకుంటాననీ అరుస్తూ గోలా గోలా చేస్తున్నాడు” అంటూ కవిత వ్యాఖ్యానించారు.
ఆదివారం ఉదయం తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి చేసిన ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. కాగా, 3.30 గంటలకు డీజీపీని కలిసి కవిత ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. మేడిపల్లిలోని తీన్మార్ మల్లన్న ఆఫీస్‌లో ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. దీంతో మల్లన్న గన్‌మెన్ గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపారు.
తీన్మార్ మల్లన్న నాపై అసభ్య కామెంట్స్ చేశారు: ఎమ్మెల్సీ కవిత
మలన్న కార్యాలయానికి చేరుకున్న పోలీసులు.. పరిస్థితిని అదుపు చేశారు. ఇరువర్గాలను ఆఫీస్ నుంచి పంపించి వేశారు. కవిత చేపట్టిన బీసీ ఉద్యమాన్ని తప్పుబడుతూ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాగృతి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిపై స్పందించిన మల్లన్న తనపై కవిత అనుచరులు హత్యాయత్నం చేశారంటూ ఆరోపించారు. హత్యాయత్నాన్ని ఆపేందుకు తన గన్ మెన్ గాల్లోకి కాల్పులు జరిపారన్నారు.



# ట్రెండింగ్ పేజీని మూసివేయనున్న యూట్యూబ్..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ పేజీలో వీడియోలు అన్ని వర్గాల నుంచి, ముఖ్యంగా హై క్లిక్ రేట్ తో ఉన్నవి కనిపించేవి. గత కొంతకాలంగా యూజర్ల అలవాట్లు మారుతూ వస్తున్నాయి.
యూట్యూబ్ అధునాతన రికమెండేషన్ అల్గారిథమ్‌లు హోమ్‌పేజీల ద్వారా ట్రెండింగ్ కంటెంట్‌ను నేరుగా అందిస్తుండడంతో ట్రెండింగ్ పేజీకి ఆదరణ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం యూజర్లు షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్‌లు, సెర్చ్ సజెషన్స్ ద్వారా ట్రెండ్స్‌ను ఫాలో అవుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రెండింగ్ పేజీ స్థానంలో, యూట్యూబ్ చార్ట్స్, కస్టమైజ్ చేసిన రికమెండేషన్‌లపై యూట్యూబ దృష్టి పెట్టనున్నది. ఈ చార్ట్స్ విభాగాల వారీగా ట్రెండింగ్ కంటెంట్‌ను అందించనుండగా.. యూజర్లకు మరింత నిర్దిష్టమైన కంటెంట్ డిస్కవరీ అనుభవాన్ని అందించనున్నది. అదనంగా, క్రియేటర్‌లకు సహాయం చేసేందుకు యూట్యూబ్ స్టూడియోలోని ఇన్‌స్పిరేషన్ ట్యాబ్ తదితర ఫీచర్‌స్‌ను కొనసాగించనున్నది. ఇవి కొత్త ట్రెండ్‌లను గుర్తించడంలో సహాయపడనున్నాయి. కొత్త కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహించేందుకు ‘హైప్’ ఫీచర్ తదితర కొత్త టూల్‌స్‌ను యూట్యూబ్ పరిచయం చేయనున్నది.






# తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

దీంతో మల్లన్న గన్‌మెన్ గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపారు.
మలన్న కార్యాలయానికి చేరుకున్న పోలీసులు.. పరిస్థితిని అదుపు చేశారు. ఇరువర్గాలను ఆఫీస్ నుంచి పంపించివేశారు. కవిత చేపట్టిన బీసీ ఉద్యమాన్ని తప్పుబడుతూ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాగృతి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిపై స్పందించిన మల్లన్న తనపై కవిత అనుచరులు హత్యాయత్నం చేశారంటూ ఆరోపించారు. హత్యాయత్నాన్ని ఆపేందుకు తన గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరిపారన్నారు.




# కవితపై మల్లన్న వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు గర్హనీయమని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సంప్రదాయమని.. కవితపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే మల్లన్న కార్యాలయంపై దాడి చట్టవ్యతిరేకమని మండిపడ్డారు. చట్ట పరిధిలో అందరూ పనిచేసుకోవాలని ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు.
మల్లన్న కార్యాలయంపై దాడి, గన్‌మెన్ కాల్పులు జరిపిన అంశాలపైన వచ్చిన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ జరుగుతుందని తెలిపారు. బీసీ బిల్లు, రిజర్వేషన్లు అన్నీ కాంగ్రెస్ కృషి ఫలితమేనని పునరుద్ఘాటించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో ఇతరులు లబ్ధి పొందాలని చూడడం సమంజసం కాదని హితవు పలికారు.

# అంతరిక్షం నుంచి తిరుగు ప్రయాణం

దాదాపు 18 రోజులపాటు ఐఎస్ఎస్(అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం)లో అత్యంత కీలకమైన పరిశోధనలు సాగించిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా సహా మరో ముగ్గురి వ్యోమగాముల తిరుగు ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. ఐఎస్ఎస్‌లో యాక్సి యం4 మిషన్ అన్‌డాకింగ్ సోమవారం మధ్యాహ్నం 4.35 గంటలకు (భారత కాలమానం) చేపడుతున్నారు.
‘యాక్సియం4 మిషన్ భూమి మీదకు చేరుకోవటంలో చివరి తంతు ‘స్లాష్‌డౌన్’ 15న మధ్యాహ్నం 3 గంటలకు (భారత కాలమానం) ఉంటుంది’ అని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రస్తు తం ఐఎస్ఎస్‌లో 11మంది



వ్యోమగాములు ఉన్నారు. ఏడుగురు భూమి మీదకు రావా ల్సి ఉంది. శుభాన్షు శుక్లాను అంతరిక్షంలోకి పంపేందుకు ఇస్రో సుమారుగా రూ.550 కోట్లు ఖర్చు చేసింది. ఈ అనుభవంతో ఇస్రో 2027లో ‘గగన్‌యాన్’ను చేపట్టబోతున్నది.





# నేరడ గ్రామంలో శ్రీ గుర్జుమైసమ్మ తల్లి బోనాలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం నేరడ గ్రామంలో ఆషాడ మాసంలో జరుపుకునే బోనాలు గత ఐదు సంవత్సరాల నుంచి శ్రీ గుర్జుమైసమ్మ తల్లి బోనాలు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుపుకుంటూ ఈ సంవత్సరం కూడా గ్రామంలో మహిళలు బోనాలతో పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు మట్టా రవి షేక్ దస్తగిరి బండి నాగేష్ మట్టా నరేష్ పగిళ్లపల్లి శంకర్ పగిళ్లపల్లి ఉప్పల్ పగిళ్లపల్లి కోటి సాయి గన్నారపు అప్పారావు షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- శ్రీకాంతా చారి తల్లి కాసోజు శంకరమ్మ
- ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీ యూజేఏసీ) రాష్ట్ర నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. హైద్రాబాద్ లోని అసెంబ్లీ ఎదుట ఉన్న అమర వీరుల స్థూపం వద్ద నూతన కమిటీతో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కమిటీకి గౌరవ సలహాదారులుగా తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి కసోజు శంకరమ్మ అన్వర్ పటేల్ లను సలహాదారులుగా నియమించారు. ఈ రాష్ట్ర కమిటీ ఛైర్మెన్ గా సుల్తాన్ యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల సోమయ్య మరొక ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టాఫర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ రసీద్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.రాజేంద్రప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి కృష్ణ, కోయ వెంకట నారాయణ తునికిపాటి చారి అన్నిజిల్లాల నుంచి మరో పది మందిని ఎన్నుకున్నారు.మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కోతి మాధవి రెడ్డి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా డోలక్ యాదగిరి ప్రధాన కార్యదర్శిగా షేక్ పక్రుద్దీన్ కార్యదర్శులుగా అంబాల రామారావు అంగిడి బిక్షం కొత్త వెంకట రెడ్డి ఉల్లంగి పద్మ షేక్ ఆఫ్జల్ ఉల్లోజు వెంకన్న రామాంజనేయులు జంపని అంజయ్య బొల్లి కొండ పాపయ్య కుక్క సత్యం వడిత్యా రాజేష్ నాయక్ చెరుకూరి శ్రీలక్ష్మి కాలింగ్ గురువయ్య మందడి వెంకటేశ్వర్లు కుర్రి ముత్తయ్య తదితరులను రాష్ట్ర కమిటీకి తీసుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో వీరులు బలయ్యారని వారి ప్రాణత్యాగాలు పాలకులకు కానరావడం లేదా అని అన్నారు. చేతికందిన బిడ్డలు ప్రాణాలు కోల్పోయి దిక్కులేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు పట్టెడు మెతుకులు దొరకడం లేదనీ సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన స్వతంత్ర సమరయోధులను సత్కరించుకున్న దేశం మనదని స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ప్రాణ త్యాగాలు సరిపోవా..? అని సాధించుకున్న తెలంగాణలో కూడా ఇంకా ప్రాణ త్యాగాలు చేయాలా అని ప్రశ్నించారు. కత్తి మనవాడి చేతిలో ఉంటది కానీ ఆంధ్రా వాడు వచ్చి పొడిచిపోతాడు అన్న చందంగా మిగులు బడ్జెట్ ఉన్న మన రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేసిండని కాళేశ్వరం సంగతి కూడా అంతే జరిగిందని డబ్బు మనదైతే ఆంధ్రా కాంట్రాక్టర్ వచ్చి మొత్తం కూలిపోయేలా కట్టిపోయారని సోమయ్య ఆరోపించారు.కేసిఆర్ పైన వచ్చిన వ్యతిరేకత కారణంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే రేవంత్ రెడ్డి వచ్చి తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చేశారని తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ముక్కలు చెక్కలు చేశారని రానున్నరోజుల్లో ముసి సుందరీకరణ కోసం చేయనున్న పనులను ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇచ్చి ఆగం చేయడని గ్యారంటీ ఉందా? అని బత్తుల సోమయ్య ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. పక్కనే ఉన్న జార్ఖండ్ రాష్ట్రంలో పోరాడిన కుటుంబాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేశారని స్వరాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు కావస్తున్నా ఉద్యమకారుల కన్నీళ్లు తూడిచిన పాపాన పోలేదని సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల తల్లిదండ్రుల ఆక్రందన పాలకులకు వినిపించడం లేదా? అని ప్రశ్నించారు. మేము మీ ఆస్థులేమన్నా అడుగుతున్నామా..? మా హక్కులే కదా అడిగేది అని బత్తుల అన్నారు. మీరు వృథా చేస్తున్న ప్రజాధనంతో పోల్చుకుంటే మాకు కేటాయించాల్సిన బడ్జెట్ ఎంత? అని అన్నారు. ఉద్యమ కారులంటే ఎంత చులకనగా చూస్తున్నారని గడ్డిపోచల్లా తీసిపారేయకండని గడ్డిపోచలన్నీ ఏకమైతే ఏం జరుగుతుందో చూపిస్తామని ఈ సందర్భంగా సోమయ్య హెచ్చరించారు. సామరస్యంగా సౌమ్యంగా అడుగుతున్నాం. ఇప్పటికైనా ఓ ప్రకటన చేయాలని ఇప్పటిదాకా సంయమనం పాటించామని తెలంగాణ ప్రజల ఓపిక నశిస్తే ఏమి జరిగిందో ఎలా తిరుగుబాటు చేశారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని బత్తుల సోమయ్య హితవుపలికారు.







# చిట్టి చేతులు.. చెట్లను పెంచే ఆశయాలు

- పచ్చదన ప్రచారానికి నడుం బిగించిన కోయంబత్తూర్ చిన్నారులు
- తమిళనాడులో మొట్టమొదటి పిల్లల ప్రెస్ మీట్ కు సర్వత్రా ప్రశంసలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

'నేటి బాలలే రేపటి బాధ్యత గల పౌరులు' అనే కొత్త నానుడిని కోయంబత్తూర్ ముస్లిం విద్యార్థులు నిజం చేశారు! పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చాటి చెప్పారు. అందుకోసం ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే బాధ్యతను చిన్నారులు తమ భుజ స్కంధాలపై వేసుకొన్నారు. మట్టిలో చేతులు పెట్టి.. చిట్టి పొట్టి మొక్కలను నాటుదామని... భారత దేశాన్ని హరిత నిలయంగా మార్చి కాలుష్యాన్ని తరిమేద్దామని పిలుపునిచ్చారు. తమిళనాడులో మొట్టమొదటిసారిగా మొత్తం పిల్లలే నిర్వహించిన ప్రెస్ మీట్ గురువారం విజయవంతమైంది. "జర్నలిస్టులను కలవండి" పేరుతో కోయంబత్తూర్ ప్రెస్ క్లబ్‌లో ఈ సమావేశాన్ని జమాత్‌ఎఇస్లామీ హింద్ (జేఐహెచ్) అనుబంధ బాలల విభాగమైన చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సిఐఓ) నిర్వహించింది. "మట్టిలో చేతులు - హృదయంలో భారత్!" అనే జాతీయ స్థాయి మొక్కలు నాటే కార్యక్రమ ప్రచారంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. పిల్లల్లో సామాజిక అవగాహనను, నాయకత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ ప్రెస్ మీట్ ఏర్పాటైంది. పిల్లలు నేరుగా పాత్రికేయులతో ముచ్చటించిన తీరుకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సమావేశానికి కోయంబత్తూర్ సిఐఓ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి జైనబ్ అధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేశారు. సిఐఓ కోయంబత్తూర్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి నబీలా జర్నలిస్టులకు సిఐఓ చేపడుతున్న విద్య, సామాజిక కార్యక్రమాల ప్రభావం గురించి వివరించారు. "మట్టిలో చేతులు - హృదయంలో భారత్!" కార్యక్రమ ప్రాముఖ్యతను, దాని సందేశాన్ని వారికి వివరించారు. ఈ కార్యక్రమం పిల్లల నాయకత్వ నైపుణ్యాలను, పౌరులుగా వారి బాధ్యతను ప్రోత్సహించేందుకు విలువైన అవకాశంగా నిలిచింది. ఇది సార్ధకమైన సంభాషణకు దోహదపడడమే కాకుండా, జ్ఞానంతో కూడిన, సామాజిక బాధ్యత కలిగిన పౌరులను నిర్మించాల్సిన అవసరాన్ని స్పష్టంగా చూపించింది. ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు చిన్నారులు చక్కని సమాధానాలు ఇచ్చారు. ఓ విద్యార్థిని పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత గురించి మాట్లాడుతూ... 'ఇటీవల చెన్నైలో ఎండలు ఎక్కువైపోతున్నాయి. నగరంలో చెట్లను నరికేస్తుండం వల్ల వాటి సంఖ్య తగ్గిపోతున్నది. వాహనాలు పెరగడం వల్ల కాలుష్యం ఎక్కువ అవుతున్నది. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. కాలుష్యం కారణంగా వ్యవసాయ పొలాల్లో పంటలు కూడా పండటం లేదు. కాబట్టి మనమంతా రావి, మర్రి, వేప లాంటి పెద్దగా పెరిగే మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి.' అని అన్నారు. స్కూల్ విద్యార్థులు నిర్వహించిన ఈ ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని మీడియా ప్రతినిధులు ప్రశంసించారు.

ముహమ్మద్ ముజాహిద్, 9640622076

# ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతి

- మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలుగు సినీ రంగానికి నాలుగు దశాబ్దాలకు పైగా అపూర్వమైన సేవలందించిన ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు గారి మృతి తీవ్ర విషాదాన్ని కలిగించిందని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. కోటా శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల హృదయాలలో ఎన్నటికీ చెరగని ముద్ర వేసిన నటుడని, తన విలక్షణ నటనతో ప్రతి పాత్రకు ప్రాణం పోసిన ప్రతిభావంతుడన్నారు. ఆయన మరణం తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, కళాభిమానులకు, ప్రజలకు తీరని లోటు అని నామ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, ప్రజా ప్రతినిధిగా కూడా కోటా సేవలు అందించారని, విజయవాడ తూర్పు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. పద్మశ్రీ అవార్డు పొందిన కోటా ఆయన జీవితంలోనూ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని నామ తెలిపారు.

# రైతుపై దాడి చేసిన గొర్ల కాపర్లు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామంలో కావలి శివశంకర్ అనే రైతు పై దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఆదివారం శివశంకర్ పొలంలో తన వ్యవసాయ పొలంలో పత్తి చేనులో పని చేస్తున్న క్రమంలో అటుగా వచ్చిన గొర్రెలు పత్తి చేను తింటున్నయని రైతు గమనించాడు. గొర్రెలు పత్తి చేను పంటను తింటున్నాయని గొర్ల కాపరులను శివశంకర్ ప్రశ్నించగా... అదే గ్రామానికి చెందిన గొర్ల కాపర్లు నందిపేట కురుమూర్తి, నందిపేట రాములు, నందిపేట శేఖర్, ముగ్గురు కలిసి దౌర్జన్యంగా కావలి శివశంకర్ పై దాడి చేయడంతో తలకు బలమైన గాయం కావడం జరిగిందని ఈ ముగ్గురు వ్యక్తులపై ఫిర్యాదు చేయనున్నట్టు కుటుంబ సభ్యులు తెలపడం జరిగింది.

# ఎమ్మెల్సీ కవితకు తక్షణమే తీన్మార్ మల్లన్న క్షమాపణలు చెప్పాలి

- బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కుర్సపల్లి రమేష్

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ధర్మసాగర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కుర్సపల్లి రమేష్ ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ తీన్మార్ మల్లన్న తక్షణమే కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

"కంచం పొత్తు... మంచం పొత్తు" వంటి పదాలు తెలంగాణ మహిళల గౌరవాన్ని దిగజార్చేలా ఉన్నాయని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. "మహిళల గౌరవాన్ని కాపాడడం మన సంస్కృతి. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు, మహిళలను కించపరిచే వ్యాఖ్యలకు స్థానం లేదు. ప్రత్యేకించి ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా మాట్లాడాలి. ఆడబిడ్డల గురించి మాట్లాడేటప్పుడు మర్యాదతో వ్యవహరించాలి" అని స్పష్టం చేశారు.

అలాగే ఉద్యమ సమయంలో కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ కోసం పోరాడినప్పుడు తీన్మార్ మల్లన్న ఎక్కడ ఉన్నాడో తెలియదని అన్నారు. "ఇప్పుడు వ్యక్తిగత దూషణల ద్వారా ప్రజాద్రోహ రాజకీయాలు చేయడం తగదు. ఇప్పటికైనా బాధ్యతతో వ్యవహరించి ఎమ్మెల్సీ కవితని బేషరతుగా క్షమాపణ కోరాలి" అని రమేష్ తెలిపారు."విభేదాలు ఉండొచ్చు, కానీ మహిళల పట్ల గౌరవం తప్పనిసరి. మల్లన్ననూ నేను ఒక నాయకుడిగా అభిమానించేవాడిని. కానీ ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు సమాజానికి తగవు. మాటలపై నియంత్రణ అవసరం" అని ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి హేయమైన చర్య

- బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సోమిడి అంజన్న

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణలో బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తోన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి హేయమైన చర్యగా భావిస్తున్నట్లు బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు సోమిడి అంజన్న వ్యాఖ్యానించారు. మల్లన్నపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

"జాగృతి ముసుగులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనుచరులు చేసిన ఈ దాడిపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి. చట్టపరంగా నిందితులను శిక్షించాలి" అని అంజన్న డిమాండ్ చేశారు.

"ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛకు ఇది పెద్ద సంక్షోభ సంకేతం. మహా న్యూస్, ఏబీఎన్, ఆర్ న్యూస్ వంటివి కూడా ఇటీవలి కాలంలో దాడులకు గురయ్యాయి. మీడియా సంస్థలపై దాడులు కల్వకుంట్ల కుటుంబానికి నిత్యకృత్యంగా మారాయి. ప్రజల తరఫున నిలబడే మీడియా ప్రతినిధులనే లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ఆందోళన కలిగించే విషయం" అని అన్నారు.

తీన్మార్ మల్లన్న అనేక సంవత్సరాలుగా బీసీల రాజ్యాధికారానికి, బలంగా పోరాడుతూ వస్తున్న వ్యక్తి అని గుర్తుచేశారు. "మల్లన్నపై జరిగిన దాడి యావత్ బీసీ సమాజంపైన దాడిగా భావించాలి. తెలంగాణలో బీసీలను దుశ్చర్యలతో అణిచివేయాలన్న కుట్ర కొనసాగుతోంది. అగ్రవర్ణ అహంకారంతో, రాజకీయ లబ్ధి కోసం ఫిజికల్ అటాక్‌లకు తెగబడతూ ప్రజాస్వామ్యాన్ని గంగలో కలుపుతున్నదీ శక్తులు" అని అంజన్న ఆరోపించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# సోమిరెడ్డి ను పరామర్శించిన మంత్రి తుమ్మల!

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా, వేంసూరు మండల పరిధి లోని వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత,జిల్లా ఉపాధ్య క్షులు పుచ్చకాయల సోమిరెడ్డి ఇటీవల పాము కాటుకు గురై అనారోగ్యం పాల య్యారు. అట్టి విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శిం చి మనో ధైర్యాన్ని కల్పించారు. సత్తు పల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నేత దయానంద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఆనంద్, చల్లగుళ్ళ నరసింహారా వు, వెల్ది జగన్మోహన్ రావు,తక్కెళ్లపాటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.




# గ్రీన్ లేబుల్ ఉన్న పురుగు మందులు ఉపయోగించాలి

◆ మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల గ్రామంలో ఉద్యాన కళాశాల, మోజర్ల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం (యూనిట్ 2) లో మూడవ రోజు ఉద్యాన కళాశాల విద్యార్థులు పురుగు మందుల వాడకంలో కలిగే దు ష్ప్రభావాలు, వాటి విషపూరిత స్థాయిల గురించి, మరియు వాటి పిచికారి విధానంలో పాటించవలసిన మెలకువల గురించి అఖిల, లావణ్య వివరించారు. . క్రిమి సంహారక మందుల వాడకంలో విచక్షణ కలిగి ఉండాలి అలాగే గ్రీన్ లేబుల్ ఉన్న పురుగు మందులు ఉపయో గించాలని సూచించారు. ఆరైతులకు సాగు నీటి నాణ్యతను పరీక్షించడానికి సాగు నీటి సేకరణ, భూసార పరీక్ష కోసం మట్టి నమూన సేకరణ పద్ధతిని రైతుల సమక్షంలో ప్రదర్శన ద్వారా వి ద్యార్థులు నరేష్, అలెన్, సానియా, స్వాతి అనగావన కల్పించారు. రెండు కిలోల ట్రైకోడెర్మా విరిడి పొడిని 100 కిలోల బాగా మాగిన పశువుల ఎరువులో కలిపి రోజుకు రెండుసాయి నీలు చల్లుతూ రెండు వారల తర్వాత ప్రధాన పొలంలో చల్లినట్లయితే నేల ద్వారా సంక్రమించే తె గుళ్లను అరికట్టవచ్చని అసిస్టెంట్ ప్రొఫె సర్ మరియు యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. భాస్కర్ తెలిపారు. అనంతరం జీవామృతం తయారీ విధానం గురించి మరియు మిరప, వరి మరియు పందిరి తీగల పంటల్లో పాటించవలసిన సస్యర క్షణ చర్యలు మరియు ఆర్గానిక్ ఫార్మింగ్ అంశాల మీద రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 26 మంది విద్యార్థు లు, మాజి సర్పంచ్ మన్యం, మాజీ ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, గిరన్న, మనోహర్ రెడ్డి, బాల్ నాగన్న, టైలర్ నాగరాజు, బాల్ రెడ్డి, బాలకిష్టన్న, జలంధర్ గౌడ్, అడేమ్ రాములు, నరసింహ రెడ్డి, గట్టు ఆంజనేయులు మరియు రైతులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి పిరికిపంద చర్య

◆ వనపర్తి జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ అధ్యక్షుడు విజయ యాదవ్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

తీన్మార్ మల్లన్న కార్యాలయం పై తెలంగాణ జాగృతి ఆదివారం ఉదయం జాగృతి కండువలతో వచ్చి దాడి చేశారు. నిన్న జరిగిన చేవెళ్ల బీసీ సభలో బీసీలను ఉద్దేశించి మాట్లాడినందుకు తీన్మార్ మల్లన్న కార్యాలయం పై దాడికి పాల్పడి నట్లు తీన్మార్ మల్లన్న టీం వనపర్తి జిల్లా అధ్యక్షులు డి విజయ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం వన పర్తి జిల్లా అధ్యక్షుడు డి విజయ్ యాదవ్ మాట్లాడుతూ... బీసీ నేత తీన్మార్ మల్లన్న ఎదుగుదల చూసి ఓర్వలేకనే తెలంగాణ జాగృతి నాయకులు ఇలాంటి దాడులను నిర్వహిస్తున్నారని మరో మారు ఇలాంటి దాడులు జరిగితే సహించేది లేదని వారు హెచ్చరించారు. తీన్మార్ మల్లన్నకు అండగా బీసీలు ఎల్లవేళలా ఉంటారని వారు సూచించారు. ఇలాంటి దాడులు మళ్లీ జరిగితే దాడికి ప్రతి దాడి చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు. తీన్మార్ మల్లన్న కార్యాలయం పై జరిగిన దాడి పిరికిపంద గా భావిస్తున్నామని వారు హెచ్చరించారు. తీన్మార్ మల్ల న్న కార్యాలయం పై దాడికి పాల్పడిన జాగృతి కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం స్టేట్ కమిటీ కోఆర్డి నేటర్ భావన, స్టేట్ కమిటీ మెంబర్ సునీత, వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, గద్వాల్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ రాజు, కమిటీ సభ్యులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు పూర్తి

◆ నేడు నీటిని విడుదల చేయనున్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎక రాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నేటి నుంచి 1500క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నా మని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీ నివాసరెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని పేర్కొన్నా రు. కూసుమంచి మండలం జుజ్జులరావుపే టలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తో కలిసి మంత్రి ఆదివారం రాత్రి ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు సెప్టెంబర్‌లో పాలేరు నియోజకవ ర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ (యూటీ) కొ ట్టుకపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కల గకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరి గిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో యూటీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన రూ 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరి గిందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎక రాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రా ధాన్యతా క్రమంలో రోజు కు రెండు షిఫ్ట్‌ల క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు.




# మాజీ జెడ్పీటీసీ సరిత రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**వేలేరు, తెలంగాణ ముచ్చట్లు:**

హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన మాజీ జెడ్పీ టీసీ సభ్యురాలు చాడ సరిత రెడ్డి అనారోగ్యం తో ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషాద సమాచారం అందుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్ర దిగ్భ్రాంతికి లో నయ్యారు. ఆమె నివాసానికి వెళ్లిన ఆయన, సరిత రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శిం చి ఓదార్చారు.

ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ - "చాడ సరిత రెడ్డి రాజకీయాల్లో మహిళలకు ఆదర్శంగా నిలిచిన నాయకురాలు. ఆమె సేవా ధోరణి, ప్రజలతో ఉన్న అనుబంధం ప్రశంసనీయమైనది. గ్రామీణాభివృద్ధి, మహిళల సాధికారత కోసం ఆమె చేసిన కృషి గుర్తించదగ్గది. ఆమె మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు. భగవంతుడు ఆమె ఆత్మకు శాంతిని చేకూర్చాలని, కుటుంబా నికి ఆదరణ కలగాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.




# మాజీ జెడ్పీటీసీ చాడ సరిత రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు

**వేలేరు,తెలంగాణ ముచ్చట్లు:**

హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీ సీ సభ్యురాలు చాడ సరిత రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు రాష్ట్ర రాజకీయ నేతలు ఆమె కు టుంబాన్ని పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ తో కలిసి మల్లి కుదుర్ల గ్రామానికి వెళ్లి చాడ సరిత పార్థివ దేహానికి పుష్పమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**సరితా రెడ్డికి నివాళులు అర్పించిన గుడివెనుక దేవేందర్**

బీఆర్ఎస్ జిల్లా నాయకులు,తెలంగాణ ఉద్యమ కారుడు గుడివెనుక దేవేందర్ ఆదివారం మాజీ జెడ్పిటిసి సరితా రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో అంబటి విష్ణు వర్ధన్ రాజు, బోల్ల భరత్, మీరలా కిట్టు, బైరి సందీప్, బూర్గుల సురేష్, మరిజే శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి కుండాత్మక చండీ, కుబేర పాశుపత యాగం

◆ తెలంగాణ రాష్ట్ర దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కొరకు యాగం

**బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**




తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 16 బుధవారం వరకు అత్యంత ప్రతిష్టా త్మకంగా తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖా భివృద్ధి కొరకు భగవంతుని ఆశీస్సులు ఉండాలనే సంకల్పంతో పంచ కుండా త్మక చండీ, కుబేర పాశుపత యాగాన్ని సోమవారం నుండి ప్రారంభించనున్నా మని ఆ సంఘం అధ్యక్షులు బ్ర.శ్రీ దౌలతా బాద్ వాసుదేవ శర్మ తెలిపారు. ఈ మహాయాగం హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని తుల్జాభవన్ ధర్మ శాలలో జరగనున్నది. ఇట్టి యాగ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలలో ఉన్న అర్చకులు సుమారుగా 6 వేల మంది ధూప దీప నైవేద్య అర్చకులు పాల్గొననున్నారని, యాగ పర్యవేక్షకులు రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శులు అన్నా వజ్జల ప్రసాద్ శర్మ, తిరునగరి వేంకటాద్రి స్వామి యాగ విశేషాలను తెలియజేసారు. 16వ తేది బుధవారం మహాపూర్ణాహుతి, తెలంగాణ ప్రభుత్వానికి, ప్రజలకు వేద ఆశీర్వచనం చేస్తారు. అనంతరం అన్నప్ర సాద వితరణ జరగనున్నదని తెలియజేసా రు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ జిల్లాలలోని ధూపదీప నైవేద్య అర్చక సంఘ కార్యవర్గాలు జిల్లాలలోని ప్రజాప్రతినిధులు అందర్నీ కలిసి ఆహ్వాన పత్రికలు అందించి సాదరంగా ఆహ్వానిం చడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చకులందరు భాగస్వాము లై విజయవంతం చేయాలని అభ్యర్థిం చారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర సంఘం నిర్వహించే యాగాన్ని విజయవంతం చేయడంలో ఖమ్మం జిల్లా డిడియన్ అర్చక సంఘం, అర్చకులు ముందు వరుసలో నిలపాలని ఖమ్మం జిల్లా డిడియన్ సంగం అధ్యక్షులు మున గలేటి రమేష్ శర్మ, కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు, కన్వీనర్ అన్నవజ్జల ప్రసాద్ శర్మ, జిల్లా అర్చకులను అభ్యర్థిం చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆమంచి సురేష్ శర్మ, ఇంగువ సంగమేశ్వర ప్రసాద్ శర్మ, శ్రీధర్ శర్మ, నందుల ఉదయ శర్మ, సుందర్ కుమార చార్యులు, అచ్యుతరమ రావు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కురుమేటి రామ కృష్ణ శాస్త్రి, వెలవలపల్లి సురేష్ శర్మ, గణపతి బోట్ల లక్ష్మీనారాయణ శర్మ, అవధానుల రామ శర్మ, స్వామి నాథన్, చిలుకురి నాగమూ ర్తి, రంగ నాథ చార్యులు, ఇంగువ విద్యా సాగర్ శర్మ, రామలింగేశ్వ ర శర్మ, గూడా పాండురంగయ్య శాస్త్రి, భైరవభట్ల రవిశ ర్మ, అనిపెద్ది యశ్వంత్శర్మ, కంచల సతీష్ శర్మ, పూర్ణానంద శర్మ, గుండు కాశి వి శ్వనాథ శాస్త్రి, తాటికొండల ఆదిత్య శర్మ, యార్లగడ్డ దయానంద్, కరుణాకర్ శర్మ, కొత్తూరు రాజేశ్వర్శాస్త్రి, మట్టపల్లి మల్లిఖా ర్జున శర్మ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొ నున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# ఖమ్మం జిల్లా 'క్రెడాయ్' అసోసియేషన్ అద్యక్షులుగా బండి కిషోర్ ఏకగ్రీవం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ఖమ్మం జిల్లా క్రెడాయ్ (కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సిఆర్ఈడిఐ అద్యక్షులు గా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన బండి జయకిషోర్. నిన్నఫట్ రాత్రి హోటల్ యస్ పార్క్ నందు రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ తో ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఖమ్మం పట్టణప్రముఖులు,బ్యాంకు ఉన్నతా అధికాలు,బిల్డర్లు బండి కిషోర్ ని ఘనంగా సన్మానం చేసి పలువురు వక్తలు కిషోర్ ని ప్రశంసించారు. న్యాయశాస్త్రం లో పట్టభద్రుడైన కిషోర్ గడిచిన ఇరువైఐదు సంవత్సరాలుగా నిర్మాణరంగంలో సేవలు అందిస్తున్నారు. నాణ్యమైన కనస్ట్రక్షన్ తో పాటు విలువలతో కూడిన వ్యాపారం చేయాలని నిర్మాణ రంగంలో ఎంతో మార్పు కు శ్రీకారం చుట్టారు బండి కిషోర్. బిల్డర్స్ సమస్యలను పరిష్కరిస్తూ ఈ రంగంలో అనుబందంగా ఉన్న వృత్తులను, వ్యాపారులను, కార్మికరంగాన్ని ప్రోత్సాహిస్తు రాష్ట్రం లోనే ఖమ్మం జిల్లా క్రెడాయ్ ని ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్ళడంలో బండి కిషోర్ పాత్ర ప్రశంసనీయం. ఖమ్మంలో ప్రాపర్టీ షోలు నిర్వహించి నిర్మాణ రంగానికి ఒక వన్నేతీసుకొని వచ్చి ఖమ్మం పట్టణం ఖ్యాతి తెలంగాణ రాష్ట్రానికి చూపించి మన్ననలు పొందారు.అంతేకాదు ఇంటి నిర్మాణంలో వ్యాపారం చేయడం ముఖ్యం కాదు సమాజ సేవలో మేము సైతం ముందు ఉంటాము అని ఇటీవల మున్నేరు వరదల్లో ఖమ్మం తల్లడిలినప్పుడు తక్షణమే స్పందించి మొట్టమొదటి గా అసోసియేషన్ తమ వంతు సహయంగా నీరు ,ఆహారం, దుస్తులు, వస్తువులు, వంటసామగ్రి ప్రతీఒక్కరి బాదిత కుటుంబానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకొని జిల్లా మంత్రులు,ఉన్నత అధికారుల మన్ననలు ,ప్రశంసలు అందుకొంది ఖమ్మం జిల్లాక్రెడాయ్. దీనిలో భాగంగా నే బండి కిషోర్ సేవలను పరిగణనలోకి తీసుకుని తిరిగి మూడవసారి అద్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గా చెరుమిల్లి. వెంకటేశ్వర రావు,కోశాధికారి గా వేములపల్లి.నగేష్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా పల్లెర్ల రమేష్, రాష్ట్ర యూత్ సెక్రటరీ గా కొదుమూరి ఉమేష్ మరియు జిల్లా కమిటీ ని ఎన్నుకొన్నారు. ఖమ్మం పట్టణ ప్రముఖ ఇంజనీర్, వ్యాల్యువర్ బోళ్ళ.ప్రభాకర్ రెడ్డి ఎల్ఐసి ఛీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ లోడిగ వెంకన్నయాదవ్ బండి కిషోర్ ను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం మొత్తాన్ని ఆర్యా వైశ్య సంఘము ప్రముఖులు కొప్పునరేష్ జిల్లా కమిటీ ని ప్రమాణస్వీకారం చేయించారు



# భద్రాద్రి రాములోరి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే రాగమయి!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాగమయి కు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పోదాం వీరయ్య లు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాములోరి దర్శనం చేసుకున్నారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.

# హైదరాబాద్‌లో కల్తీ కల్లు మహమ్మారి

**(మొదటి పేజీ తరువాయి)**



ఈ నెల 8న ఈ ఘటన జరగడానికి కొన్ని నెలల ముందే ఆబ్కారీ అధికారులు హైదరాబాద్ నగరంలో 20 కల్లు నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అక్కడ జరిపిన కెమికల్ ఎగ్జామినేషన్‌లో ఈ నమూనాల్నింట్లోనూ ప్రమాదకరమైన ఆల్ప్రాజోలం ఉన్నట్లు తేలింది. అయినా.. ఎక్సైజ్ అధికారులు ఈ ల్యాబ్ నివేదికలను తమ వద్దనే పెట్టుకున్నారు తప్ప.. కల్తీ కల్లు వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని సమాచారం. దాంతో కల్తీ కల్లు విక్రయం నిరాటంకంగా కొనసాగింది. చివరికి 8 మంది ప్రాణాలను బలిగొంది. ఈ ఘటన తరువాత కూడా ఈ నెల 8న, 11న ఎస్టీఎఫ్ బృందాలు హైదరాబాద్‌లో మళ్లీ 20 కల్లు నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాయి. కెమికల్ ఎగ్జామిన్‌లో వీటన్నింటిలోనూ ఆల్ప్రాజోలం ఉన్నట్లు తేలిందని తెలుస్తోంది. అయినా.. కల్లు తాగేవారి తనువంతా విషంతో నింపుతున్న వారిపై ఎటువంటి చర్యలూ తీసుకోలేని పరిస్థితుల్లో ఎక్సైజ్ శాఖ ఉంది.

**విక్రయదారులకు లొసుగులు చెప్పి మరీ..**

కల్తీ కల్లు విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి.. ఎక్సైజ్ అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, చట్టంలోని లొసుగులను విక్రయదారులకు చెప్పి మరీ అమ్మకాలు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కల్లు కల్తీ జరిగిందని గుర్తిస్తే కనీసం సొసైటీ పాలకవర్గాన్ని తప్పించి.. కొత్త పాలకవర్గం ద్వారా దానిపై ఆధారపడిన సభ్యులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. కానీ, పాలకవర్గాన్ని కనీసం హెచ్చరించే సాహసం కూడా ఆబ్కారీ శాఖ చేయడం లేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. దీంతో కల్తీ కల్లు విక్రయాలకు అడ్డే లేకుండా పోయిందని అంటున్నారు. హైదరాబాద్‌లో తయారవుతున్న కల్లు 90 శాతం కల్తీయేనని అధికారులు ఇప్పటికే గుర్తించారని, అయినా.. ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వమే కఠిన చర్యలు తీసుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**కల్లు తాగిన వారి నమూనాలు పరిశీలిస్తే..**


రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో రెండు జిల్లాలు తప్ప.. మిగిలిన ఎనిమిది జిల్లాల్లో కల్తీ విక్రయం యథేచ్ఛగా సాగుతోందన్న ఆరోపణలున్నాయి. కల్లు తాగి అనారోగ్యాల బారిన పడుతున్న వ్యక్తుల నుంచి రక్త నమూనాలు సేకరించి వాటిని ప్రయోగశాలలో టాక్సికాలజీ పరీక్షలు చేస్తే.. అందులో క్లోరోహైడ్రేట్, డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి కల్తీ పదార్థాల అవశేషాలు ఉన్నాయో లేదో తెలిసే అవకాశం ఉంటుంది. కానీ, ఈ విషయంపై ఆబ్కారీ శాఖ ఏనాడూ కసరత్తు చేసిన దాఖలాలు లేవనే విమర్శలున్నాయి. దీంతో ప్రమాదకర మత్తు పదార్థాలను కల్లులో మోతాదుకు మించి కలిపి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా మెథనాల్, కొన్ని రకాల బ్యాటరీ ఆమ్లాలు కూడా కలుపుతున్నారు. ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్న ఈ అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో కల్తీ కల్లు తాగే వారి ఆయుస్సు 20 ఏళ్లు తగ్గిపోతుందని వైద్యులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వాటర్ బాటిల్ కంటే తక్కువ ధరకు కల్తీ కల్లు**

రాష్ట్రంలో వాటర్ బాటిల్ కంటే కూడా తక్కువ ధరకు కల్లు సీసా దొరుకుతుండడం గమనార్హం. తాగునీరు లీటర్ ధర రూ.20 ఉంటుండగా.. 650 మిల్లీ లీటర్ల కల్లు సీసా రూ.11కే దొరుకుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో సీసా ధర గరిష్ఠంగా రూ.15 ఉంటే.. హైదరాబాద్ లాంటి చోట్ల మాత్రం అతి తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. తాటి, ఈత చెట్లు లేని చోట సైతం వేల లీటర్ల కల్లు విక్రయాలు జరుగుతున్నాయి. చెట్లున్నా.. వాటిని గీసేవాళ్లే లేరు. అయినా అక్కడ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కిలో ఆల్ప్రాజోలం ధర దాదాపు రూ.15 లక్షల వరకు పలుకుతుండగా.. 10 గ్రాములతో దాదాపు 100 పెట్టెలు అంటే.. 1200 సీసాల కల్లు తయారవుతుంది. ఈ ఆల్ప్రాజోలం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నుంచి తెలంగాణకు వస్తోంది. ఇటీవల ట్రెండ్ మార్చి కూడా దీనిని సరఫరా చేస్తున్నారు. రెండురోజుల క్రితం ముషీరాబాద్ ప్రాంతంలోని ఓ మెడికల్ షాప్‌లో రూ.42 లక్షల విలువైన ఆల్ప్రాజోలంతో తయారైన 12లక్షల ట్యాబ్‌లెట్లు ఎక్సైజ్ అధికారుల తనిఖీలో దొరికాయి. క్లోరోహైడ్రేట్ ఎక్కువగా కర్ణాటక నుంచి దిగుమతి అవుతుంది. కల్తీ ఏ స్థాయిలో జరుగుతుందో ఆబ్కారీ శాఖలో కానిస్టేబుల్ నుంచి ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరికీ తెలిసినా మౌనంగానే ఉంటున్నారు. వాస్తవానికి 650 మి.లీ. కల్లు అసలైనది. దానిని గరిష్ఠంగా రూ.100 వరకు విక్రయించే అవకాశం ఉంది. కానీ, రాష్ట్రంలో ఎక్కడ చూసినా రూ.11 నుంచి రూ.50కి మించి ధర లేదు. ఇంత తక్కువకే ఎలా విక్రయిస్తున్నారనే అనుమానాలు అందరిలో ఉన్నా.. యంత్రాంగం మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. కల్తీ కల్లుతో ఎవరివైనా ప్రాణాలు పోయినప్పుడు మాత్రమే ఎక్సైజ్‌శాఖదాడులు చేస్తూ చేతులు దులుపుకొంటోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# మాజీ జెడ్పీటీసీ చాడ సరిత మృతి పట్ల ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సంతాపం

**వేలేరు,తెలంగాణ ముచ్చట్లు:**



హన్మకొండ జిల్లా వేలేర్ మండలానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు చాడ సరిత అనారోగ్యంతో మృతి చెందారు. గత ఆరు నెలలుగా క్యాన్సర్‌తో పోరాటం సాగించిన ఆమె, ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపట్ల జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

రాజకీయాల్లోకి ప్రవేశించిన వెంటనే జెడ్పీటీసీగా ఎన్నికైన సరిత, మండల అభివృద్ధికి పెద్దపీట వేసినట్టు ఆయన గుర్తుచేశారు. వేలేర్ మండల ఏర్పాటు, ధర్మసాగర్-వేలేర్ డబుల్ రోడ్ నిర్మాణం, దేవాదుల పైప్ లైన్ ద్వారా సాగు నీరు, సబ్ మార్కెట్ యార్డ్, మహిళా సంఘాల భవనాల కోసం చేసిన కృషి ప్రత్యేకంగా ఆయన ప్రస్తావించారు.

ఎలాంటి సమస్య వచ్చినా ప్రజల అభ్యర్థనలతో తన దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేసిందని పేర్కొన్నారు. తాను ఎంతో చక్కటి వ్యక్తిత్వం కలిగి ఉండటంతో పాటు, నిజాయితీకి మారుపేరు అనే గుర్తింపు సంపాదించిందని తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విజయవంతం చేసిన నేతగా ఆమె సేవలు మరువలేనివని చెప్పారు.

సరిత మృతి తనకు వ్యక్తిగతంగా తీరని లోటుగా పేర్కొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆమె కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండే విధంగా తన వంతు సహాయాన్ని అందిస్తానని అన్నారు.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం: కేటీఆర్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**



పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు. తరతరాలపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే ప్రణాళికలే నిజమైన నాయకుడి పనితనమని తెలిపారు కేటీఆర్. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. అలాంటి నాయకుడు కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా రెండు అద్భుత ఫలితాలను తెలంగాణ ఈరోజు సాధించిందని ఉద్ఘాటించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు మరో జీవన సాక్ష్యమని నొక్కిచెప్పారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేయడంతో.. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి, వ్యవసాయ భూమికి సాగునీరు అందుతోందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలోని మరో అద్భుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్. దామరచర్ల అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌లోని యూనిట్ వన్‌లో 72 గంటల కోడ్ సీఓడీ ని విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పుకొచ్చారు. తమ నాయకుడు కేసీఆర్ పాలన, విజన్ మా అందరికీ గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు.

# డిల్లీ వాయు కాలుష్యం పట్ల పాలకుల మొక్కుబడి పోకడ

**రాజ్యాంగంలోని మూడు వ్యవస్థల తాలూకు సమస్త యంత్రాంగం కొలువు తీరిన దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యం మన విధాన నిర్ణేతల వైఫల్యాలకు నిదర్శనం. ఈ నెల 1 నుంచి కాలం చెల్లిన వాహనాలను రోడ్లపై తిరగనివ్వబోమని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సీఏక్యూఎం) ఉత్తర్వులిచ్చింది.**

**డీజిల్ వాహనాలు పదేళ్లకు మించి తిరుగుతున్నా, పెట్రోల్ వాహనాలు పదిహేనేళ్లకు మించి వినియోగిస్తున్నా వాటికి బంకుల్లో ఇంధన విక్రయాన్ని కమిషన్ నిషేధించింది. మొదట దీన్ని ఢిల్లీలో అమలుచేసి, దశలవారీగా జాతీయ రాజధాని ప్రాంతం(ఎన్‌సీఆర్) అంతటికీ విస్తరిస్తామని తెలిపింది. అందుకనుగుణంగా ఈ నెల 1న చర్యలు మొదలయ్యాయి కూడా. తొలిరోజు కాలం చెల్లిన 80 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.**

**450 వాహనాలకు పెట్రోల్, డీజిల్ అమ్మకాలను నిరాకరించారు. అసలు ఆ బాపతు వాహనాలు బంకుల్లో ప్రవేశించిన క్షణాల్లోనే 'మీది కాలం చెల్లిన వాహనం. ఇక్కడ ఇంధన విక్రయాలు జరపరు' అంటూ మైకులు ఉరమటంతో జనం విస్తుపోయారు. కానీ రెండో రోజుకల్లా నిషేధం నీరుగారింది. కేవలం ఏడంటే ఏడే వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.**

**మూడోరోజుకల్లా అదీ లేదు. మొదటి రెండు రోజులూ నిషేధం అమలు చేసినా ఇప్పటికీ చాలామంది వాహన యజమానులకు దానిపై అవగాహన లేదంటే ప్రభుత్వ ప్రచారం ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. నిబంధన అమలును నిలిపేయాలని ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం సీఏక్యూఎంను కోరటంతో అది అంగీకరించింది.**



**వచ్చే నవంబర్ 1 నుంచి ఈ నిషేధం అమలవుతుందని తాజాగా ప్రకటించింది. ఎన్నేళ్ల నుంచి వాహనం వాడుతున్నారో తేల్చటానికి అనువైన డిజిటల్ ఆధారిత కెమెరాలు, సెన్సర్లు, స్పీకర్లు చాలాచోట్ల సరిగా లేవనీ, అందువల్లే ఈ వాయిదా అత్యవసరమనీ సీఏక్యూఎంకు రాసిన లేఖలో ప్రభుత్వం తెలిపింది.**

**ఢిల్లీ కాలుష్యానికి కేవలం కాలం చెల్లిన వాహనాలే కారణమా... కాలుష్యంలో వాటి వాటాయే అధికమా అని ప్రశ్నిస్తున్నవారు లేకపోలేదు. ఆ విచికిత్స మాట అటుంచి, ఏ చట్టమైనా మన దేశంలో ఎలా విఫలమవుతుందో చెప్పటానికి కేవలం ఈ రెండు రోజుల నిషేధమే రుజువు. నిషేధం మొదలయ్యాక పెద్దయెత్తున నిరసనలు పెల్లుబికాయి.**

**ఇక చేసేది లేక ఆదరా బాదరాగా ఢిల్లీ ప్రభుత్వం సీఏక్యూఎంను ఆశ్రయించటం, అది వెంటనే అంగీకరించటం పూర్తయింది. కాలం చెల్లిన వాహనాలను నిలిపేయాలన్నది ఇప్పటి ఆలోచన కాదు. 2018లో సుప్రీంకోర్టే ఒక తీర్పులో ఈ సూచన చేసింది. దాన్ని అమలు చేస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది.**

**అధికారిక అంచనా ప్రకారం, ఢిల్లీలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య 60 లక్షలు! ఢిల్లీలోని అయిదు ప్రాంతాలు– గురుగ్రాం, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతంబుద్ధ నగర్, సోనిపట్‌లలో వాహనాల తాకిడి అధికమని ఆ అంచనా చెబుతోంది.**

**రాజధాని నగరంలో వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి ఇంతవరకూ అమలు చేసిన ఏ విధా నమూ విజయవంతమైన దాఖలా కనబడలేదు సరిగదా... మొన్న మార్చిలో విడుదలైన గత ఏడాది ప్రపంచ వాయు కాలుష్య నివేదిక ప్రపంచంలోని కాలుష్య నగరాల్లో ఢిల్లీది రెండో స్థానమని ప్రకటించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన మార్గదర్శకాల ఆధారంగా రూపొందిన ఈ నివేదిక ఢిల్లీ వాతావరణంలో సాధారణ స్థాయికన్నా 21 రెట్లు అధికంగా సూక్ష్మ ధూళి కణాలున్నాయని తేల్చింది.**

**ఇంకా విషాదమేమంటే, అంతకు ముందు ఏడాది కన్నా 2024లో ఈ కాలుష్యం 6 శాతం పెరిగింది. ఢిల్లీలో సాధారణంగా ప్రతి యేటా నవంబర్ నెలకల్లా వాయు కాలుష్యం గురించిన చర్చ మొదలవుతుంది. అప్పటికల్లా శీతగాలుల తాకిడి మొదలై వాతావరణంలో కాలుష్యం నిలకడగా ఉండిపోతుంది. ఈసారి రెండు రోజుల నిషేధం ప్రహసనం వల్ల ముందే ఆ చర్చ ప్రారంభమైంది. ఏ విధానమైనా అమలు చేసేముందు దాని అమలుకు సంబంధించిన మౌలిక సదుపాయాలెలా ఉన్నాయో ప్రభుత్వాలు సమీక్షించుకోవాలి.**

**ఒక్క మానెసర్ ప్రాంతంలోని ఒక కేంద్రం తప్ప ఢిల్లీ మొత్తంలో ఎక్కడా ప్రామాణికమైన కేంద్రాలు లేవని నిపుణులు చెబుతున్నారు. కేవలం ప్రైవేటు కార్లకే నిబంధనలు వర్తిస్తాయన్నట్టు రవాణా విభాగం ప్రవర్తించింది.**

**ప్రజారవాణా బస్సులు మొదలుకొని వాణిజ్య వాహనాల వరకూ అనేకం ఢిల్లీ కాలుష్యాన్ని అపారంగా పెంచు తున్నాయి. తాజా నిషేధం వాటి జోలికి పోలేదు. ఇక కాలుష్యంలో టూవీలర్‌ల వాటా దాదాపు 25 శాతం. అసలు వాహనం మోడల్‌ని బట్టి దాన్ని కాలం చెల్లిన వాహనంగా వర్గీకరించటం అశాస్త్రీయం. వాహనాన్ని అరుదుగా వాడేవారుండొచ్చు, అతి జాగ్రత్తలు తీసుకునే వారుండొచ్చు.**

**అటువంటివి కాలం చెల్లినవి ఎలా అవుతాయి? వాహనం సాంకేతికంగా తగిన ఫిట్‌నెస్ కలిగివుందా లేదా అనేది చూస్తే వేరుగా వుండేది. అన్నిటికన్నా ముఖ్యం – ప్రజారవాణా వ్యవస్థను మెరుగుపర్చటం, నగరంలోని నలు మూలలకూ అన్ని సమయాల్లో విస్తృతంగా బస్సు సదుపాయం కల్పించటం.**

**బస్సు కోసం రోడ్లపై గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకపోతే ఎవరైనా తడిసి మోపెడయ్యే సొంత వాహనం కోసం ఎందుకు ఎగబడతారు? వాహనాలు నానాటికీ పెరుగుతున్నాయంటే అది పాలకుల వైఫల్య పర్యవసానం.**

**ఆ సంగతలా ఉంచి అసలు కాలం చెల్లిన వాహనాలను ఏం చేయదల్చుకున్నారు? వాటిని వదిలించుకోవటానికి ఏం ఆలోచించారు? సమస్యలు ఇన్నివున్నప్పుడు ఈ మొక్కుబడి నిషేధాల వల్ల ప్రయోజనం ఏమిటి?**

# కేసీఆర్ ముందుచూపుతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం: హరీష్‌రావు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**



కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలంగా చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎట్టకేలకు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి నీళ్లు అందించడంతో రైతులు కేసీఆర్ కృషిని గుర్తు చేసుకుంటున్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు విలువ ఏమిటో ఇప్పుడు అనుభవంలోకి వచ్చిందని అన్నారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టు ఓ సజీవ సాక్ష్యమని ఉద్ఘాటించారు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్లే, కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని రేవంత్ ప్రభుత్వం ఆదుకోవాలని హరీష్‌రావు కోరారు.

సోమవారం-14- జూలై 2025

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



# క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తున్న బ్రోకలీ..

క్యాన్సర్ ఎందుకు వస్తుంది? దీనికి గల ప్రమాదకారకాలు ఏంటి? అనే విషయాల పై ఇంకా పరిశోధనలు కొనసాగుతున్నాయి. ధూమపానం, వాయు కాలుష్యం, ఆస్బెస్టాస్, ఆల్కహాల్ వినియోగం, అతి నీలలోహిత వికిరణం, హెలికోబాక్టర్ పైలోరీ ఇన్‌ఫెక్షన్, జీవనశైలి, అధిక శరీర బరువు, సరైన ఆహారం తీసుకోకపోవడం కారణంగా ఉన్నాయని ఇప్పటి వరకు గుర్తించారు. కాగా ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రయోగాలు చేస్తున్న శాస్త్రవేత్తలు.. బ్రోకలీ వినియోగం క్యాన్సర్ సంభావ్యతను తగ్గిస్తుందని ఇప్పటికే గుర్తించారు. అయితే తాజా అధ్యయనం దీని వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్‌స్‌పై దృష్టిపెట్టింది. దాదాపు 73వేల మంది శాస్త్రవేత్తలు ఇంతకు ముందు చేసిన అధ్యయనాలను సమీక్షించిన స్టడీ.. బ్రోకలీ తక్కువగా తీసుకుంటే క్యాన్సర్ రిస్క్ అధికంగా ఉందని తేల్చింది. తరచుగా తీసుకోవడం అనేక క్యాన్సర్‌ల నుంచి రక్షణ ప్రభావాన్ని అందించగలదని సూచిస్తుంది.అధిక బ్రోకలీ తీసుకోవడం అంటే కనీసం వారానికి ఒకసారి, గరిష్టంగా రోజుకు ఒకసారి తీసుకున్నా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవని గుర్తించింది. తక్కువ బ్రోకలీ తీసుకోవడం అంటే నెలకు కనీసం మూడు సార్లు అయినా ఆహారంలో చేర్చుకోకపోతే క్యాన్సర్ రిస్క్ ఫేస్ చేసే చాన్స్ ఉంటుందని హెచ్చరించింది. మొత్తానికి బ్రోకలీ వినియోగం సంపూర్ణ ప్రయోజనాలు ఇంకా తెలియాల్సి ఉండగా..మరిన్ని పరిశోధనలు అవసరం.

# పుదీనా.. అనారోగ్య సమస్యలకు చెక్..



వేసవిలో చాలా ఇళ్లలో పుదీనా చట్నీని ఇష్టపడుతుంటారు. అనేక రకాల పానియాలకు తాజా రుచిని కలిగించేందుకు పుదీనాను ఉపయోగిస్తుంటారు. పుదీనా రుచి, వాసన అద్భుతమైనది మాత్రమే కాదు, ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. అయితే వేసవిలో, పుదీనా మిమ్మల్ని ఒకటి కాదు, రెండు కాదు అనేక సమస్యల నుండి కాపాడుతుంది. దీనితో పాటు వేసవిలో సంభవించే చర్మ సంబంధిత సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. పుదీనాలో శీతలీకరణ గుణాలు ఉండడమే కాకుండా ఇందులో మెగ్నీషియం, నియాసిన్, థయామిన్, ఐరన్, పొటాషియం, విటమిన్ ఎ, సి వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. కాబట్టి వేసవిలో పుదీనా మీకు ఏ ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియ మెరుగు..వేసవిలో ప్రజలు చాలా జీర్ణ సమస్యలను ఎదుర్కొంటారు. పుదీనాతో అజీర్ణం, అసిడిటీ, గ్యాస్ పెయిన్, వికారం, వాంతులు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి, పుదీనా టీని తయారు చేసి త్రాగవచ్చు.శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా.. వేసవిలో, శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేసే వాటిని తినడం మంచిది. ఎందుకంటే ఇది హీట్‌స్ట్రోక్‌ను నివారిస్తుంది. పుదీనా ఆకులు కడుపుని చల్లబరుస్తాయి. దీని కోసం పుదీనా సిరప్ తయారు చేసి త్రాగవచ్చు. తలనొప్పి నుంచి ఉపశమనం..వేసవిలో శరీరంలో వేడి పెరగడం వల్ల తరచూ తలనొప్పితో బాధపడుతుంటారు. దీనిని దూరం చేయడంలో పుదీనా కూడా ప్రభావవంతంగా పనిచేస్తుంది. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం వల్ల తలనొప్పి, ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు ఎదురైతే పుదీనా సువాసన ఉపశమనం కలిగిస్తుంది. అంతే కాదు పుదీనా ఆకుల టీ ఉపశమనం కలిగిస్తుంది. చర్మ సమస్యలకు చెక్.. వేసవిలో చర్మం పై మొటిమల సమస్య పెరిగితే పుదీనా ఆకుల రసాన్ని అప్లై చేయవచ్చు. లేదా ఫేస్ ప్యాక్ లాగా చర్మ సంరక్షణలో ఉపయోగించవచ్చు. చర్మ సమస్యలను దూరం చేయడమే కాకుండా, చర్మానికి చల్లదనాన్ని అందిస్తుంది. అలాగే శరీరాన్ని, మనస్సును రిఫ్రెష్ చేస్తుంది.




# ఈ ఆకులు ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రం..

కొత్తిమీరలో ఎన్నో ఔషధగుణాలు దాగున్నాయి. కొత్తిమీర ఆహారం రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్య అధ్యయనాలు పేర్కొంటున్నాయి.. కొత్తిమీరను భారతీయ వంటలలో ఉపయోగించడం సర్వసాధారణం.. దాదాపు ప్రతి కూరగాయల రుచిని మెరుగుపరచడానికి.. సువాసనతోపాటు తాజాగా కనిపించేలా చేయడానికి ఉపయోగిస్తారు. ఇది మాత్రమే కాదు, వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి, అనేక ఇతర మసాలా దినుసులను జోడిరచడం ద్వారా రుచికరమైన చట్నీ కూడా తయారు చేయవచ్చు.. అందుకే.. దీని పేరు వింటేనే ప్రజల నోళ్లలో నీళ్లు ఊరుతుంటాయి.. ప్రజలు అన్ని రకాల కూరగాయలతో పాటు నాన్ వెజ్ వంటలలో కూడా పచ్చి కొత్తిమీరను ఉపయోగిస్తారు. ఇలా దాదాపు ప్రతి వంటకానికి ఈ పచ్చి ఆకులే ప్రాణం. దాని రుచి, సువాసన అందరి మూడ్‌ని రిఫ్రెష్ చేస్తుంది. పచ్చి కొత్తిమీర ఆహారం రుచి, తాజాదనాన్ని పెంపొందించడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. పచ్చి కొత్తిమీరను ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. జీర్ణ సంబంధ సమస్యలతో ఇబ్బంది పడుతుంటే ఖచ్చితంగా పచ్చి కొత్తిమీరను మీ ఆహారంలో చేర్చుకోండి.డ్రై స్కిన్, ఎగ్జిమా వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. దాని సహాయంతో మీరు వేసవిలో మీ శరీరాన్ని సహజంగా డిటాక్స్ చేయవచ్చు. రక్తశుద్ధిలో సహాయపడుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మూత్ర సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది..

# వేరుశెనగలు వేయించి కాదు..

ఉడికించిన వేరుశనగలను తీసుకుంటే అజీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. హృద్రోగ సంబంధిత వ్యాధులను దూరం చేస్తుంది. మధుమేహ వ్యాధి నుంచి ఉపశమనాన్నిస్తుంది. వేయించిన వేరుశెనగల కంటే.. ఉడికించిన వేరుశెనగల్లో తక్కువ కెలోరీలు వుంటాయి. ఫలితంగా ఒబిసిటీకి దూరంగా వుండొచ్చు. స్థూలకాయం: ఉడకబెట్టిన వేరుశెనగలో ఉండే పోషకాలు మీ కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. దీన్ని తినడం వల్ల మీకు వెంటనే ఆకలి అనిపించదు. ఉడకబెట్టిన వేరుశెనగను తినే వారి కడుపు నిండుగా ఉంటుంది. వారు తమ బరువును కూడా నియంత్రించగలుగుతారు. కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది: ఉడికించిన వేరుశెనగలో ఉండే మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఉడికించిన వేరుశెనగ తీసుకోవడం కొలెస్ట్రాల్ రోగులకు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. జ్ఞాపకశక్తి: ఉడకబెట్టిన వేరుశెనగను తీసుకోవడం వల్ల మీ జ్ఞాపకశక్తి బాగా ఉంటుందని నమ్ముతారు. ఇది మీ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. వేరుశెనగ విటమిన్ %జు% మంచి మూలంగా పరిగణించబడుతుంది. ఇది జ్ఞాపకశక్తికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఉడికించిన వేరుశెనగలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ప్రయోజనకరం. దీన్ని తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఉడికించిన వేరుశెనగలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ పరిమాణంలో ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉడికించిన వేరుశెనగను తీసుకోవచ్చు.





# నీరు తగినంత తీసుకోకపోతే వచ్చే అనారోగ్య సమస్యలు..!

శరీరంలో నీటి శాతం తగ్గినప్పుడు రకరకాల సమస్యలు తలెత్తుతాయి. శరీరంలో నీరు తక్కువగా ఉండడంతో జాగ్రత్తలు తీసుకోకపోతే ఈ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.శరీరానికి తగినంత నీరు అందనప్పుడు శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడుతుంది. ఇది ప్రతి ఒక్కరినీ డీహైడ్రేట్ చేస్తుంది. అయితే, శరీరంలో నీరు లేకపోవడం వల్ల అనేక లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. తలనొప్పి: మీకు తీవ్రమైన తలనొప్పి ఉంటే, మీ శరీరం డీహైడ్రేట్ అయినట్లు తెలుసుకోండి. నీటి కొరత వల్ల.. శరీరం అలాంటి సంకేతాలను పంపుతుంది. ఈ సందర్భంలో, మెదడుకు రక్త ప్రసరణ, ఆక్సిజన్ లేకపోవడం వల్ల నిర్జలీకరణం సంభవిస్తుంది. ఆహార కోరికలు: మీరు నిర్జలీకరణానికి గురైనప్పుడు, ఆకలి, దాహం మధ్య వ్యత్యాసాన్ని మర్చిపోవడం సులభం. దాహం, ఆహారం కోసం ఆరాటపడటం, అతిగా తింటారు. దీని వల్ల మీ గొంతు కూడా ఎండిపోతుంది. దీని వల్ల అజీర్ణం, మలబద్ధకం సమస్యలు వస్తాయి. నోటి దుర్వాసన: ఇది నీటి కొరత వల్ల వస్తుంది. నోటి నుండి తరచుగా దుర్వాసన వస్తుంది. తక్కువ నీరు త్రాగడం వల్ల మీ గొంతు ఎండిపోతుంది. దీని వలన మీ నోటిలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది.

# నిమ్మ గడ్డితో ఎన్ని ప్రయోజనాలో..



అప్పుడప్పుడు కొంతమంది అనుకోకుండా మూడ్ ఆఫ్ లోకి వెళుతుంటారు. ఆ మానసిక స్థితిని సెట్ చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. మానసిక స్థితి ఆఫ్‌లో ఉన్నప్పుడు తాజా అనుభూతిని కలిగించే మొక్కను ఇదివరకే కనుగొన్నారు. ఆ మొక్కల్లో ఒకటే నిమ్మ గడ్డి. నిమ్మ గడ్డి అనేక లక్షణాలను కలిగి ఉంది. దాని రిఫ్రెష్ సువాసన మానసిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా అనేక ఇతర ప్రయోజనాలను కూడా ఉన్నాయి. ఈ నిమ్మ గడ్డిని హెర్బ్‌గా కూడా ఉపయోగిస్తారు. దాని నూనె అనేక ఆరోగ్య సమస్యలను నయం చేయడానికి, పరిమళ ద్రవ్యాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీన్ని ఇంట్లో కూడా సులభంగా పెంచుకోవచ్చు. ప్రస్తుతానికి, నిమ్మ గడ్డి వల్ల కలిగే ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకుందాం. నిమ్మగడ్డితో మానసిక ప్రశాంతత.. మీ మానసిక స్థితిని మెరుగుపరచడానికి నిమ్మ గడ్డి సువాసన బాగా పనిచేస్తుంది. దీని సువాసన వేసవిలో తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మీరు దాని నూనెను ఆయిల్ డిఫ్యూజర్‌లో ఉంచి ఉపయోగించవచ్చు. ఇది మీ ఇంటిని అంతటా ఆహ్లాదకరమైన సువాసనను వ్యాప్తి చేస్తుంది. లెమన్ గ్రాస్ తో రోగ నిరోధక శక్తి.. లెమన్ గ్రాస్ తో టీ తయారు చేసి తాగవచ్చు. ఒక కప్పు వేడి నిమ్మ గడ్డి టీని సిప్ చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందంటున్నారు నిపుణులు. రోగనిరోధక శక్తిని పెంచడానికి ఇది ఒక రుచికరమైన మార్గం. జీర్ణ సమస్యలకు చెక్.. పొట్ట సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో నిమ్మగడ్డి రసం సహాయపడుతుంది. లెమన్ గ్రాస్ టీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అపానవాయువు, తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపించడం వంటి సాధారణ జీర్ణ సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. చర్మ సౌందర్యానికి.. నిమ్మ గడ్డి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మానికి కూడా మేలు చేస్తుంది. మొటిమలు, జిడ్డు చర్మంతో ఇబ్బంది పడే వారు తమ చర్మ సంరక్షణలో నిమ్మగడ్డిని చేర్చుకోవాలి. ఇది యాంటీ బాక్టీరియల్, సహజ ప్రక్షాళనగా పనిచేస్తుంది. ఈ నీళ్లతో ముఖం కడుక్కోవచ్చు లేదా గ్రైండ్ చేసి ఫేస్ ప్యాక్ లా వేసుకోవచ్చు.



# వాషింగ్టన్ సుందర్ మాయాజాలం.. స్వల్ప స్కోర్‌కే కుప్పకూలిన ఇంగ్లండ్

లార్డ్స్ టెస్ట్‌లో టీమిండియా పైచేయి సాధించింది. నాలుగో రోజు భారత బౌలర్లు చెలరేగిపోయారు. రెండు సెషన్లలోనే ఇంగ్లండ్‌ను 192 పరుగులకే కుప్పకూల్చారు. ఫలితంగా భారత్ 193 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది. వాషింగ్టన్ సుందర్ తన స్పిన్ మాయాజాలంతో ఇంగ్లండ్ బ్యాటర్ల భరతం పట్టాడు. కీలకమైన రూట్ (40), జేమీ స్మిత్ (8), బెన్ స్టోక్స్ (33) వికెట్లతో షోయబ్ బషీర్ (2) వికెట్ తీసి ఇంగ్లండ్‌ను చావుదెబ్బకొట్టాడు. మరో ఎండ్ నుంచి బుమ్రా కూడా ఇంగ్లండ్ ఆటగాళ్లపై అటాక్ చేశాడు. టీ విరామం తర్వాత బుమ్రా క్రిస్ వోక్స్ (10), బ్రైడన్ కార్స్‌లను (1) క్లీన్ బౌల్డ్ చేశాడు.

అంతకుముందు తొలి సెషన్‌లో సిరాజ్, నితీశ్ కుమార్, ఆకాశ్‌దీప్ చెలరేగిపోయారు. డకెట్ (12), ఓలీ పోప్‌ను (4) సిరాజ్ పెవిలియన్‌కు పంపగా.. జాక్ క్రాలేను (22) నితీశ్, హ్యారీ బ్రూక్‌ను (23) ఆకాశ్‌దీప్ ఔట్ చేశారు.

ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు తొలి ఇన్నింగ్స్‌ల్లో ఒకే స్కోర్ (387) చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తరపున రూట్ (104), జేమీ స్మిత్ (51), బ్రైడన్ కార్స్ (56) సత్తా చాటగా.. భారత్ తరపున కేఎల్ రాహుల్ (100), పంత్ (74), జడేజా (72) రాణించారు. బుమ్రా ఐదు వికెట్లతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ పతనాన్ని శాశించగా.. సిరాజ్, నితీశ్ తలో 2, రవీంద్ర జడేజా ఓ వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో క్రాలే 18, డకెట్ 23, ఓలీ పోప్ 44, హ్యారీ బ్రూక్ 11, బెన్ స్టోక్స్ 44, క్రిస్ వోక్స్ 0, జోఫ్రా ఆర్చర్ 4 పరుగులకు ఔటయ్యారు. భారత తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 13, కరుణ్ నాయర్ 40, శుభ్‌మన్ గిల్ 16, నితీశ్ రెడ్డి 30, వాషింగ్టన్ సుందర్ 23, ఆకాశ్‌దీప్ 7, బుమ్రా 0, సిరాజ్ 0 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో వోక్స్ 3, ఆర్చర్, స్టోక్స్ తలో 2, కార్స్, బషీర్ చెరో వికెట్ తీశారు. కాగా, ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ఇరు జట్లు తలో మ్యాచ్ గెలిచి 11తో సమంగా ఉన్న విషయం తెలిసిందే.

# దుమ్మురేపుతున్న టీమిండియా బౌలర్లు..

లార్డ్స్ టెస్ట్‌లో టీమిండియా బౌలర్లు దుమ్మురేపుతున్నారు. నాలుగో రోజు ప్రారంభం నుంచే చెలరేగుతున్న మన వాళ్లు టీ విరామం సమయానికి ఇంగ్లండ్‌ను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టారు. తొలి సెషన్‌లో సిరాజ్, నితీశ్ కుమార్ రెడ్డి, ఆకాశ్‌దీప్ విజృంభించగా.. రెండో సెషన్‌లో వాషింగ్టన్ సుందర్ సత్తా చాటాడు.

టీ విరామం సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ స్కోర్ 6 వికెట్ల నష్టానికి 175 పరుగులుగా ఉంది. బెన్ స్టోక్స్ (27), క్రిస్‌వోక్స్ (8) ఇంగ్లండ్‌ను గట్టెక్కించే ప్రయత్నం చేస్తున్నారు.

తొలి సెషన్‌లో సిరాజ్ (72112), నితీశ్ రెడ్డి (51201), ఆకాశ్‌దీప్ (52231) పదునైన బంతులతో ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించగా.. రెండో సెషన్‌లో సుందర్ (72132) తన మాయాజాలంతో ఇంగ్లండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు.



భారత పేస్ అటాక్ ధాటికి ఇంగ్లండ్ 87 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి డకెట్ (12), ఓలీ పోప్‌ను (4) సిరాజ్ పెవిలియన్‌కు పంపగా.. జాక్ క్రాలేను (22) నితీశ్, హ్యారీ బ్రూక్‌ను (23) ఆకాశ్‌దీప్.. జేమీ స్మిత్ (8), జో రూట్‌ను (40) సుందర్ ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు తొలి ఇన్నింగ్స్‌ల్లో ఒకే స్కోర్ (387) చేసిన విషయం తెలిసిందే.

తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తరపున రూట్ (104), జేమీ స్మిత్ (51), బ్రైడన్ కార్స్ (56) సత్తా చాటగా.. భారత్ తరపున కేఎల్ రాహుల్ (100), పంత్ (74), జడేజా (72) రాణించారు.

బుమ్రా ఐదు వికెట్లతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ పతనాన్ని శాశించగా.. సిరాజ్, నితీశ్ తలో 2, రవీంద్ర జడేజా ఓ వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో క్రాలే 18, డకెట్ 23, ఓలీ పోప్ 44, హ్యారీ బ్రూక్ 11, బెన్ స్టోక్స్ 44, క్రిస్ వోక్స్ 0, జోఫ్రా ఆర్చర్ 4 పరుగులకు ఔటయ్యారు.

భారత తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 13, కరుణ్ నాయర్ 40, శుభ్‌మన్ గిల్ 16, నితీశ్ రెడ్డి 30, వాషింగ్టన్ సుందర్ 23, ఆకాశ్‌దీప్ 7, బుమ్రా 0, సిరాజ్ 0 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో వోక్స్ 3, ఆర్చర్, స్టోక్స్ తలో 2, కార్స్, బషీర్ చెరో వికెట్ తీశారు.



# సెలీసియా డైమండ్ లీగ్‌లో నీరజ్ అర్షద్ అమీతుమీ

క్రికెట్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య పోటీ ఎప్పుడూ ఆసక్తికరమే. అది ఇప్పుడు జావెలిన్ త్రో క్రీడకు కూడా పాకింది. వచ్చే నెల 16న పోలెండ్‌లోని సెలీసియాలో జరిగే డైమండ్ లీగ్‌లో వరల్డ్ చాంపియన్ నీరజ్ చోప్రా, ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అర్షద్ నదీమ్ (పాకిస్థాన్) తలపడనున్నారు. పారిస్ విశ్వక్రీడల తర్వాత వీరిద్దరూ పోటీపడడం ఇదే తొలిసారి కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది గాయంతో అర్షద్ కొన్నాళ్లు టోర్నీలకు దూరం కాగా.. నీరజ్ వరుస టైటిళ్లతో ఫుల్‌ఫామ్‌లో ఉన్నాడు. నిరుడు పారిస్ విశ్వక్రీడల్లో అర్షద్ స్వర్ణం గెలిస్తే, నీరజ్ రజతంతో సరిపెట్టుకున్న సంగతి తెలిసిందే.

# ఏడాదంతా గడ్డు రోజుల్ని దాటి ఛాంపియన్‌గా

పోలాండ్ బ్యూటీ ఇగా స్వియాటెక్ గోడకు కొట్టిన బంతిలా తిరిగొచ్చింది. ఏడాదంతా కష్టాల కడలి, గడ్డు రోజులు వెంటాడినా.. సంకల్ప బలంతో రాకెట్ అందుకుంది. వింబుల్డన్‌లో అద్భుతంగా రాణించి మహిళల సింగిల్స్ విజేతగా అవతరించింది స్వియాటెక్. తద్వారా చీకటి తర్వాత వెలుగుదారి ఉంటుందనడానికి తానే ఉదాహరణ అని చాటిందీ చాంపియన్. శనివారం జరిగిన ఏకపక్ష పోరులో అమెరికాకు చెందిన అమందా అమ్నీసిమోవా ను చిత్తుగా ఓడించి తొలిసారి టైటిల్‌ను ముద్దాడిందీ టాప్ సీడ్.

వింబుల్డన్ విజేతగా నిలిచిన స్వియాటెక్ ఒక్క ఏడాదిలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. 2024లో డోపింగ్ టెస్టులో పట్టుబడిన ఆమె అదృష్టవశాత్తూ నిషేధం నుంచి తప్పించుకుంది. జెట్ ల్యాగ్, నిద్రలేమి నుంచి బయటపడేందుకు తీసుకున్న మందుల కారణంగానే తన శాంపిల్ పాజిటివ్ వచ్చిందని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్యకు వివరణ ఇచ్చింది. అలా బతికిపోయిన స్వియాటెక్ ఆటపై దృష్టిసారించింది. అంతలోనే వాళ్ల తాత మరణించాడు. ఆ బాధ నుంచి తేరుకునేలోపు ర్యాంకింగ్స్‌లో వెనకబడింది టెన్నిస్ స్టార్. పైగా ఏడాదిలో ఒక్క ట్రోఫీ కూడా గెలవలేకపోయింది. అయినా సరే నిరుత్సాహపడలేదు.

అందుకే.. వింబుల్డన్ ట్రోఫీ అందుకున్నాక ఈ ప్రయాణం



చాలా కష్టంగా సాగింది. తొలిసారి ఇక్కడ టైటిల్ అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని స్వియాటెక్ తెలిపింది. ఫైనల్లో పొలాండ్ భామ ధాటికి అమందా చేతులెత్తేసింది. వరుసగా రెండు సెట్లలో ఒక్క పాయింట్ కూడా సాధించలేకపోయింది. 57 నిమిషాల పాటు సాగిన పోరులో




ప్రత్యర్థి ఏమాత్రం అవకాశం ఇవ్వని స్వియాటెక్ 60, 60తో జయకేతనం ఎగురవేసి తమ దేశం తరపున వింబుల్డన్ సాధించిన తొలి ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. మొత్తంగా ఆరో గ్రాండ్‌స్లామ్ ట్రోఫీతో మెరిసిన స్వియాటెక్ విక్టరీ తర్వాత కోర్టులో గెంతులు వేస్తూ సంబురాలు చేసుకుంది.



# ఐదో టీ20లో భారత్ ఓటమి..

ఇంగ్లండ్ మహిళలతో జరిగిన ఐదో టీ20లో 5 వికెట్ల తేడాతో భారత జట్టు ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో ఓపెనర్ షెఫాలీ వర్మ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడింది.

41 బంతుల్లో 13 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 75 పరుగులు చేసింది. ఆమెతో పాటు రిచా ఘోష్(24) రాణించాడు. స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన(8), ఫస్ట్ డౌన్ బ్యాటర్ రోడ్రిగ్స్(1), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్(15) నిరాశపరిచారు. ఇంగ్లండ్ బౌలర్లలో చార్లీ డీన్ మూడు వికెట్లతో సత్తాచాటగా.. ఎకిలిస్టోన్ రెండు, స్మిత్, ఆర్లాట్ తలా వికెట్ సాధించారు.

ఓపెనర్ల విధ్వంసం..

అనంతరం 168 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ 5 వికెట్లు కోల్పోయి ఆఖరి బంతికి ఛేదించింది. ఇంగ్లండ్ ఓపెనర్లు సోఫియా డంక్లీ(46), డేనియల్ వ్యాట్‌హాడ్జ్(56) అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరితో పాటు టామీ బ్యూమాంట్ (30) రాణించింది.

భారత బౌలర్లలో దీప్తి శర్మ, అరుంధతి రెడ్డి తలా రెండు వికెట్లు సాధించారు. అయితే ఆఖరి టీ20లో భారత్ ఓటమిపాలైనప్పటికి.. తొలుత మూడు మ్యాచ్‌లు గెలవడంతో సిరీస్‌ను 23 తేడాతో ఉమెన్ ఇన్ బ్లూ సొంతం చేసుకుంది. ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జూలై 16 నుంచి ప్రారంభం కానుంది.



# జ్యోతి ట్రిపుల్ ధమాకా

**ఆర్చరీ ప్రపంచకప్‌లో భారత ఆర్చర్లు పతక బోణీ కొట్టారు. తెలుగమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ.. ఏకంగా మూడు విభాగాల్లో పతకాలు సాధించి సత్తాచాటింది. కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో రజతం సాధించిన జ్యోతి.. కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌తో పాటు మిక్స్‌డ్ విభాగంలోనూ మెడల్స్ సొంతం చేసుకుంది. శనివారం జరిగిన మహిళల కాంపౌండ్ ఇండివిడ్యూవల్ ఫైనల్‌లో జ్యోతి.. 147-148తో బ్రిటన్ ఆర్చర్ ఎల్లా గిబ్సన్ చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. ఇక కాంపౌండ్ ఈవెంట్ ఫైనల్‌లో జ్యోతి, పర్‌నీత్ కౌర్, ప్రతీక ప్రదీప్‌తో కూడిన భారత త్రయం.. 225-227తో చైనీస్ తైపీ చేతిలో ఓడింది. తొలి గేమ్‌లో ఇరు జట్లు తలా 57 పాయింట్లు సాధించగా.. రెండో గేమ్‌లో ప్రత్యర్థి కంటే భారత్ 2 పాయింట్లు ముందంజలోనే ఉంది. మూడో గేమ్‌లో తైఫీ ఆర్చర్లు భారత్ ఆధిక్యాన్ని ఒక పాయింట్‌కు తగ్గించగా కీలకమైన నాలుగో గేమ్‌లో జ్యోతి బృందం 55 పాయింట్లు స్కోరు చేయగా తైఫీ ఆటగాళ్లు 58 పాయింట్లతో స్వర్ణాన్ని ఎగురేసుకుపోయారు. ఇక ఇదే విభాగం మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ కాంస్య పోరులో జ్యోతి, రిషభ్‌తో కూడిన భారత్.. 156-153తో ఎల్ సాల్వెడార్‌ను ఓడించి కాంస్యం గెలుచుకుంది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో సెమీస్ చేరిన పర్‌నీత్ కౌర్.. నాలుగో స్థానంలో నిలిచింది.**

# బాక్సింగ్ సమాఖ్య ఎన్నికలపై ఉత్కంఠ..

భారత బాక్సింగ్ సమాఖ్య ఎన్నికలపై నెలకొన్న అనిశ్చితికి త్వరలోనే తెరపడనుంది. కార్యవర్గం పదవీ కాలం ముగిసి ఐదు నెలలు గడుస్తున్నా.. ఎన్నికలు జరగకపోవడంపై ఆగ్రహించిన ఒలింపిక్ సంఘం (IOA) అధ్యక్షురాలు పీటీ ఉష (PT Usha) కీలక నిర్ణయం తీసుకుంది. ఎలక్షన్ నిర్వహణకు ఆటంకంగా మారిన అంశాలను నిగ్గు తేల్చడం కోసం ఆదివారం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది.

'ప్రస్తుతం కార్యనిర్వాహక మండలిలో ఉన్న సభ్యుల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన ముగిసింది. అయినా సరే ఇప్పటివరకూ కొత్త కార్యవర్గం కోసం ఎన్నికలు మాత్రం జరుగలేదు. దాంతో, దేశంలో బాక్సింగ్ పోటీల నిర్వహణ, బీఎఫ్ఐ పనితీరుపై ప్రభావం పడుతోంది. అందుకే.. త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశాం. వారం రోజుల్లో ఈ కమిటీ నివేదిక సమర్పించనుంది' అని ఉష తెలిపింది.

ఐఓఏ చీఫ్ ఉష ఏర్పాటు చేసిన కమిటీలో కోశాధికారి సహదేవ్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుల్లో ఒకరైన భూపేందర్ సింగ్ భజ్వా, న్యాయవాది పాయల్ కక్రాలు సభ్యులు. డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలు నిర్వహణ గురించి,కాల వ్యవధి ముగిన వెంటనే ప్రక్రియను చేపట్టడం గురించి పలు సూచనలు చేయనుంది. బాక్సింగ్ సమాఖ్య ఎన్నికల నిర్వహణలో చొరవ తీసుకోవాలని క్రీడా మంత్రిత్వ శాఖ జూలై 5న ఉషకు లేఖ




రాసింది. సో.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా కమిటీ ఏర్పాటుతో సమస్యను పరిష్కరించడానికి సిద్ధమైంది ఐఓఏ చీఫ్.

## సామాన్య యువతి కోసం..

సాధారణంగా ఎవరైనా.. యువరాణిని ఒక్కసారైనా చూడాలని.. ఆమెతో ఫొటో దిగాలని భావిస్తుంటారు. మరికొందరైతే ఆమెతో మాట్లాడే అవకాశం రావడాన్ని అదృష్టంగా భావిస్తారు. కానీ స్పెయిన్‌కు చెందిన ఈ కుర్రాడు మాత్రం అందుకు భిన్నం. గవి అనే స్పెయిన్ ఫుట్‌బాల్ సంచలనం ఒక్కసారిగా సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చాడు. తన ఆటతో అంతకుముందే ఫేమస్ అయిపోయిన ఈ ప్లేయర్.. తాజాగా మరో విషయంలో చర్చనీయాంశంగా మారాడు.

**యువరాణి ప్రపోజల్‌ను రిజెక్ట్ చేశాడుగా..!**

ఇంగ్లాండ్‌ను ఓడించి స్పెయిన్ 2024 యూరో



కప్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంలో మిడ్ ఫీల్డర్ గవి కీలకపాత్ర పోషించాడు. 20 ఏళ్ల వయసున్న గవి ఒక్కసారిగా ఫేమస్ అయిపోయాడు. ఇక తమ జట్టు చరిత్రాత్మక విజయం సాధించడం పట్ల స్పెయిన్ రాజ కుటుంబం ఆటగాళ్లందరికీ విందు ఇచ్చింది. ఇందులో ఇతర ఆటగాళ్లతో పాటు గవి కూడా పాల్గొన్నాడు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# నాగార్జునకు ఈ రీమేక్.. కరెక్టేనా?




ఏడాదిన్నర కిందట సంక్రాంతికి 'నా సామి రంగ'తో ప్రేక్షకులను పలకరించాడు అక్కినేని నాగార్జున. సోలో హీరోగా ఆయనకు అదే చివరి చిత్రం. ఇప్పటిదాకా కొత్త సినిమా ఏదీ మొదలుపెట్టలేదు. ఇటీవలే ఆయన కీలక పాత్ర పోషించిన 'కుబేర' రిలీజైంది. ఆ సినిమా మంచి ఫలితాన్నందుకుంది. అందులో నాగ్ నటనకు ప్రశంసలు దక్కాయి. ఆయన త్వరలోనే 'కూలీ' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఐతే నాగ్ సోలో హీరోగా చేసే సినిమా కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. దాని గురించి రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి కానీ.. ఎంతకీ ఆ సినిమా మొదలైతే కావడం లేదు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఐతే ఏదైనా ఒరిజినల్ స్టోరీతోనే అతను నాగ్‌తో సినిమా తీస్తాడని అనుకున్నారు. కానీ అతను చేయబోయేది రీమేక్ అని వార్తలు వస్తున్నాయి. తమిళంలో హిట్ అయిన 'అయోత్తి' అనే సినిమాను నాగ్ హీరోగా కార్తీక్ రీమేక్ చేయబోతున్నట్లు జోరుగా వార్తలు వస్తున్నాయి. ఐతే ఈ రీమేక్ నాగ్‌కు కరెక్టేనా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. కార్తీక్ దర్శకత్వంలో నాగ్ చేయబోయేది ఆయనకు ల్యాండ్ మార్క్ ఫిలిం కావడం గమనార్హం. ఇది ఆయనకు 100వ సినిమా కాబోతోంది. అలాంటి మైల్ స్టోన్ మూవీ చాలా స్పెషల్‌గా ఉండాలని అభిమానులు కోరుకుంటారు. హీరోయిజం బాగా ఉన్న మాస్ మూవీ అయితే బాగుంటుందని అనుకుంటారు. కానీ 'అయోత్తి' ఆ టైపు సినిమా కాదు. ఇది స్టార్ ఇమేజ్ ఉన్న హీరో చేయదగ్గ కథే కాదు. 'అయోత్తి' కథ గురించి సింపుల్‌గా చెప్పుకుంటే.. నార్త్ ఇండియా నుంచి ఒక ఫ్యామిలీ తమిళనాడు పర్యటనకు వస్తుంది.

# తండ్రి బాటలోనే నాగ చైతన్యా..?



ఫ్లాపుల పరంపరకు తెరదించుతూ 'తండేల్' మూవీతో ఉపశమనాన్ని అందుకున్నాడు అక్కినేని నాగచైతన్య. ఈ సినిమా గురించి రిలీజ్ ముంగిట టీం చెప్పిన స్థాయిలో అద్భుతాలు జరిగిపోకున్నా.. ఉన్నంతలో మంచి ఫలితాన్నే అందుకుంది. దీంతో హమ్మయ్య అనుకున్న చైతూ.. తన తర్వాతి చిత్రానికి ఉత్సాహంగా సిద్ధమయ్యాడు. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతూ.. ఒక భారీ మిస్టిక్ థ్రిల్లర్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్లో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ మధ్యలో ఉంది. దీని తర్వాత చైతూ నటించే సినిమా గురించి ఇప్పుడు ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. అతను ఓ తమిళ దర్శకుడితో జట్టు కట్టబోతున్నట్లు సమాచారం. అతనే.. పి.ఎస్.మిత్రన్. తమిళంలో థ్రిల్లర్ చిత్రాలకు పేరుపడ్డాడు మిత్రన్. ఇప్పటిదాకా అతను తీసినవన్నీ థ్రిల్లర్ సినిమాలే. విశాల్ హీరోగా తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ 'ఇరింబు తిరై' (తెలుగులో అభిమన్యుడు) చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు మిత్రన్. ఆ తర్వాత శివ కార్తికేయన్‌తో తీసిన 'శక్తి' సినిమా కూడా హిట్ అయింది. ఆపై కార్తితో అతను చేసిన 'సర్దార్' ఇంకా పెద్ద హిట్ అయింది. ప్రస్తుతం మిత్రన్.. కార్తితోనే 'సర్దార్-2' చేస్తున్నాడు. దీపావళికి ఆ సినిమా రిలీజ్ కాబోతోంది. మిత్రన్ తెలుగులో సినిమా చేస్తాడని ఇంతకుముందే వార్తలు వచ్చాయి. ఇప్పుడు చైతూతో అతను సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. తన శైలికి తగ్గట్లే థ్రిల్లర్ కథను చేయాలని అనుకుంటున్నాడట. అది పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కే అవకాశాలున్నాయి. ప్రస్తుతం చైతూ తండ్రి నాగార్జున సైతం రా.కార్తీక్ అనే తమిళ దర్శకుడితో సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాడు. త్వరలోనే ఆ సినిమా మొదలు కాబోతోంది.

# విలక్షణ హీరోని వృథా చేసుకున్నారు



రాజ్ కుమార్ రావుకు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన గౌరవం ఉంది. విలక్షణమైన కథలను ఎంచుకుని రొటీన్ కి దూరంగా ఉంటాడని విమర్శకులు సైతం మెచ్చుకుంటారు. గత ఏడాది శ్రీకాంత్ లో అంధ వ్యాపారవేత్తగా అద్భుతంగా నటించడం చూశాం. దీనికి జాతీయ అవార్డు వస్తుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. అంతకు ముందు న్యూటన్ లాంటి డిఫరెంట్ మూవీస్ చేసిన ఎక్స్ పీరియన్స్ తనకు నటన పరంగా ఎన్నో మెట్లు పైకెక్కించింది. హిట్ ది ఫస్ట్ కేస్ ని హిందీలో రీమేక్ చేయాలనుకున్నప్పుడు దర్శకుడు శైలేష్ కొలను, నిర్మాతలు అల్లు అరవింద్ దిల్ రాజులకు తట్టిన మొదటి ఆప్షన్ రాజ్ కుమార్ రావే. అది బాక్సాఫీస్ దగ్గర ఆడకపోవడం వేరే విషయం. తాజాగా అతను మాలిక్ గా థియేటర్లలో అడుగు పెట్టాడు. ట్రైలర్ గట్రా చూసి ఇదేదో మాంచి కమర్షియల్ యాక్షన్ ఎంటర్ టైనరని బయ్యర్లు వసూళ్ల మీద నమ్మకం పెట్టుకున్నారు. తీరా చూస్తే ఎప్పుడో అరిగిపోయిన పాత చింతకాయ పచ్చడి గ్యాంగ్ స్టర్ల కథలన్నీ కలిపి దానికి మాలిక్ అనే పేరు పెట్టి జనం మీదకు వదిలాడు దర్శకుడు పులకిత్. దుర్మార్గుల వల్ల తండ్రి చనిపోతే దీపక్ అనే యువకుడు ఆయుధం పట్టి మాలిక్ గా మారతాడు. అలహాబాద్ ని తన కంట్రోల్ లోకి తెచ్చుకున్నాక శత్రువులు అతన్ని లేపేయాలని చూస్తారు. తర్వాత ఏం జరుగుతుందో ఈజీగా గెస్ చేయొచ్చు. బాషా, కెజిఎఫ్, పుష్ప, యానిమల్ తదితర సినిమాలను ఇన్స్ పిరేషన్ గా తీసుకున్న పులకిత్ తాను ఎంత అవుట్ డేటెడ్ కంటెంట్ రాసుకున్నాడో స్క్రిప్ట్ దశలోనే గుర్తించి ఉంటే బాగుండేది. రొటీన్ వద్దని నిర్మొహమాటంగా జనం చెబుతున్నా సరే ఇలాంటి మాలిక్ లను కోట్లు ఖర్చు పెట్టి ఎందుకు తీస్తారో అర్థం కాదు.

# మర్యాదరామన్న 2 హిందీలో వచ్చేస్తోంది



రాజమౌళి విజువల్ గ్రాండియర్లు, కమర్షియల్ సినిమాలు కాసేపు పక్కనపెడితే తక్కువ బడ్జెట్ తో ఆయన తీసిన బ్లాక్ బస్టర్ మర్యాదరామన్నకు అభిమానుల మనసులో ప్రత్యేక స్థానం ఉంటుంది. కమెడియన్ సునీల్ ని హీరోగా పెట్టి అంత పెద్ద హిట్టు కొట్టడమనేది ఎవరూ ఊహించనిది. స్టార్లు వెంటపడుతున్న టైంలో వాళ్ళను కాదని ఒక హాస్యనటుడితో విజయం సాధించడమనేది జక్కన్నకు మాత్రమే సాధ్యమైన ఫీట్. కొన్నేళ్ల పాటు సునీల్ ని మోస్ట్ బిజీ హీరోగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. మర్యాదరామన్న పలు భాషల్లో రీమేక్ అయిన సంగతి తెలిసిందే.. హిందీలో అజయ్ దేవగన్ తో మర్యాద రామన్నని సన్నాఫ్ సర్దార్ గ రీమేక్ చేశారు. నార్త్ లోనూ అది రిపోయే హిట్టు అనుకుంది. ఇదంతా 2012 నాటి ముచ్చట. పదమూడు సంవత్సరాలు గడిచిపోయాయి. దానికి కొనసాగింపు తెలుగులో చేయలేదు కానీ బాలీవుడ్ లో జరిగిపోయింది. సన్నాఫ్ సర్దార్ 2 వచ్చే వారం జూలై 25 విడుదలకు రెడీ అయిపోయింది. పంజాబ్ ఫ్యాక్షనిస్టుల కుటుంబం నుంచి తప్పించుకున్న సర్దార్ ఇప్పుడు స్కాట్ ల్యాండ్ వెళ్లి అక్కడ ఇంకో ఫ్యామిలీలో చిక్కుకుంటాడు. ఊహించని విధంగా ఆర్మీ ఆఫీసర్ అవతారం ఎత్తుతాడు. ఈసారి రెండో భాగానికి దర్శకుడు మారాడు. ఇప్పుడీ సన్నాఫ్ సర్దార్ 2లో హీరోయిన్ గా మృణాల్ ఠాకూర్ నటించింది. హరిహర వీరమల్లుకి కేవలం ఒక్క రోజు గ్యాప్ తో రిలీజవుతున్న ఈ సినిమా నుంచి పవన్ కళ్యాణ్ కు ఎలాంటి పోటీ ఎదురు కానుందో చూడాలి. అయినా మన దగ్గర సాధ్యం కాని మర్యాదరామన్న సీక్వెల్ ఐడియా హిందీలో వర్కౌట్ కావడం విశేషమే.

# అసాధ్యుడివయ్యా లోకేష్



కూలీ నుంచి ఇంకో లిరికల్ వీడియో వచ్చేసింది. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ ని లాంచ్ చేశారు. విచిత్రంగా ఇందులో రజనీకాంత్, నాగార్జున కనిపించలేదు. మలయాళ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సౌభిన్ షాహిర్ తెగ హుషారుగా డాన్సు చేయడం ఫ్యాన్స్ ని షాక్ కి గురి చేసింది. షిప్ యార్డ్ లో మౌనికా అంటూ సాగే ఈ పాటకు అనిరుద్ రవిచందర్ ఎప్పటిలాగే క్రేజీ ట్యూన్ కంపోజ్ చేశాడు. వినగానే అర్థం కాకపోయినా మెల్లగా వినేకొద్దీ స్లో పాయిజన్ లా ఆకట్టుకుంటోంది. మెయిన్ క్యాస్టింగ్ లేకుండా పూజా హెగ్డే లాంటి టాప్ హీరోయిన్ ని పెట్టుకుని ఇలా చిత్రీకరించడం ఒక్క లోకేష్ కనగరాజ్ వల్లే సాధ్యమవుతుందేమో. మౌనికా సాంగ్ ఛార్ట్ బస్టర్ కావడం ఖాయం. అసలైన వీడియో కంటెంట్ దాచుకుని ఇలా పాటలతో హైప్ ఎక్కించడంలో లోకేష్, అనిరుద్ లు వంద శాతం మార్కులు కొట్టేస్తున్నారు. ఒకపక్క వార్ 2 నుంచి ఒక్క సాంగ్ బయటికి రాలేదు. టీజర్ తప్ప ఇప్పటిదాకా ఎలాంటి పబ్లిసిటీ చేయలేదు. కానీ పోటీలో ఉన్న కూలి మాత్రం ఇలా బజ్ విషయంలో దూసుకుపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. హార్బర్ కూలిగా రజినీకాంత్ నటిస్తున్న ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాలో నాగార్జున విలన్ గా నటిస్తుండగా ఉపేంద్ర, అమీర్ ఖాన్ ప్రత్యేక పాత్రలు పోషిస్తున్నారు. చెన్నై మీడియాలో ప్రచారం జరుగుతున్నట్టు కూలి ట్రైలర్ లేకుండానే డైరెక్ట్ గా థియేటర్ రిలీజ్ జరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దానికి సరిపడా బజ్ క్రమంగా ఏర్పడుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశ పనుల్లో ఉన్న కూలి జూలై నెలాఖరుకి బీజీఎమ్ తో సహా ఫస్ట్ కాపీ సిద్ధం చేసుకోబోతోంది. క్వాలిటీ విషయంలో రాజీ పడని లోకేష్ కనగరాజ్ ఈ ప్రాజెక్టు మీద రెండేళ్లుగా వర్క్ చేస్తున్నాడు. రజినీకాంత్ తక్కువ డేట్లతో వేగంగా పూర్తి చేసినప్పటికీ నిర్మాణాంతర కార్యక్రమాలకు ఎక్కువ సమయం తీసుకుంటున్నాడు. తమిళనాడు నుంచి మొదటి వెయ్యి కోట్ల గ్రాసర్ అవుతుందని కోలీవుడ్ ఫ్యాన్స్ గంపెడంత ఆశలతో ఎదురు కూస్తున్నారు.

# అనుష్క అభిమానులకు నిరాశ



అన్నీ అనుకున్న ప్రకారం జరిగి ఉంటే ఇవాళ అనుష్క ఘాటీ థియేటర్లలో విడుదలయ్యేది. ఇది వస్తుందనే నమ్మకంతో జూన్ నెలాఖరు దాకా బయ్యర్లు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. తీరా చూస్తే మళ్ళీ వాయిదా పడిరది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, వివిఎఫ్ఎక్స్ అంటూ యువి సంస్థ కారణాలు చెబుతోంది కానీ మళ్ళీ ఎప్పుడు రిలీజనేది మాత్రం చెప్పడం లేదు. నిన్న జరిగిన బాహుబలి 10 ఇయర్స్ రీ యునియన్ వేడుకకైనా వచ్చి ఉంటే బాగుండేది కానీ స్వీటీ దర్శనం జరగలేదు. ప్రభాస్, రాజమౌళి పర్సనల్ గా రిక్వెస్ట్ చేసినా వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో లేనని బదులు చెప్పడంతో తను లేకుండానే సెలెబ్రేషన్స్ చేసుకున్నారు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి టైం నుంచే అనుష్క బయటికి రావడమనేది పెద్ద టాస్క్ అయిపోయింది. ఆ సినిమా ప్రమోషన్లలో కూడా అనుష్క నేరుగా కనిపించలేదు. ఏదో ఇంటర్వ్యూ చేసినా దాని వీడియో వదల్లేదు. సినిమా హిట్టయిపోయింది కాబట్టి సరిపోయింది కానీ లేదంటే సోషల్ మీడియాలో లేనిపోని డిస్కషన్ జరిగేది. ఇప్పుడు ఘాటీ వచ్చే టైం అయ్యింది. కెరీర్ లో మొదటిసారి లేడీ గ్యాంగ్ స్టర్ పాత్ర పోషించడం ఫ్యాన్స్ ఓ రేంజ్ లో అంచనాలు పెట్టుకున్నారు. ఇప్పటిదాకా చిన్న టీజర్, లిరికల్ సాంగ్ తప్ప ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ బయటికి రాలేదు. అవి కూడా పెద్దగా బజ్ పెంచలేకపోయాయి. అసలు అనుష్క బయటికి రాకపోవడం గురించి రకరకాల కథనాలు వస్తున్నా వాటికి క్లారిటీ రావాలంటే తను కనీసం ఒక్కసారైనా ప్రెస్ మీట్స్ లాంటి వాటిలో పాల్గొనాలి. ఘాటీ టైటిల్ రోల్ తనదే కాబట్టి ఈసారి తప్పుకునే ఛాన్స్ ఉండకపోవచ్చు. ఏదో ఒక ఈవెంట్ కైనా రావాల్సి ఉంటుంది.

# మెప్పించలేకపోయిన సెంటిమెంట్ సినిమా



'కలర్ ఫోటో' ఫేం సుహాస్ నటించిన చిత్రం 'ఓ భామ.. అయ్యో రామ'. మాళవిక మనోజ్ కథానాయికగా నటించిన ఈ చిత్రాన్ని దర్శకుడు రామ్ గోదల తెరకెక్కించాడు. శుక్రవారం థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఎలా ఉందో సమీక్షలో చూద్దాం. కథ: రామ్ (సుహాస్) చిన్నతనంలోనే తల్లి చనిపోతుంది. తండ్రికి (రవీంద్ర విజయ్) రామ్ అంటే గిట్టదు. తల్లి మరణించడంతో మేనమామ (అలీ) అతని బాధ్యత తీసుకుంటాడు. అక్కడి నుంచి రామ్‌కి ఏ లోటు లేకుండాచూసుకుంటాడు. రామ్ దర్శకుడు కావాలనేది అతని తల్లి కల. కానీ అతను సినిమాలకు దూరంగా ఉంటూ పెద్ద చదువుల కోసం విదేశాలకు వెళ్లాలనుకుంటాడు. అతని జీవితంలోకి సత్యభామ (మాళవిక మనోజ్) అనే అమ్మాయి రావడంతో తన జీవితం మారిపోతుంది. అమ్మ లేని లోటును సత్యభామ తీరుస్తుంది. ఆమె రాక అతనిలో ఎలాంటి మార్పు తీ సు కొ చ్చింది. సినిమాలకు దూరంగా ఉండే అతను ఆ దిశగా అడుగులు వేయడానికి కారణమేంటి? సినిమా డైరెక్టర్ కావాలానే తల్లి కోరికకు అతను ఎందుకు దూరంగా ఉన్నాడు? రామ్, సత్యభామల ప్రేమ కథ సఫలమైందా, లేదా? అన్నది కథ. కథనం, విశ్లేషణః హీరో హీరోయిన్, స్నేహితుల మధ్య సాగే సన్నివేశాలు రొటీన్‌గా సాగుతాయి. ఈ సినిమాలో ప్రధానంగా స్క్రిప్ట్ వర్క్ బాగాలేదు. కథనం ఆడియన్స్ సహనాన్ని పరీక్షిస్తుంది. నెమ్మదిగా సాగుతూ ఎటెటో వెళ్లిపోతున్న భావన కలుగుతుంది. అనవసర సాగదీత, కొన్ని సన్నివేశాలు బాగా బోర్ తెప్పిస్తాయి. ఇక వీటితో పాటుగా సినిమాలో సరైన భావోద్వేగాలు కూడా లేవు. చాలా ఊహాజనిత కథనం మరో మైనస్ అని చెప్పవచ్చు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in